# సూర్య

17 వ వసంతంలోకి

ఎన్టీఆర్ - కృష్ణా

సోమవారం | 29 ఏప్రిల్ 2024 | పేజీలు 8


## చంద్రబాబు సుపరిపాలనను తీసుకువస్తాం

**బోండా ఉమా**

విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్:సింగినగర్ లోని టిడిపి సెంట్రల్ నియోజకవర్గం కార్యాలయం నందు బిజెపి జనసేన బలపరిచిన తెలుగు దేశం పార్టీ అభ్యర్థి బొండా ఉమామహేశ్వర గారు



శాసన సభ్యులుగా, కేశినేని శివనాద్ (చిన్ని)ని పార్లమెంటు సభ్యులుగా గెలిపించాలని గెలిపించాలి అంటూ %చీఖజ% సెంట్రల్ నియోజక వర్గ అధికార ప్రతినిధి.%జ౧% రఘు నాయకత్వంలో కాపు సంఘాల నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రధానంగా మహిళలు 122 మంది బోండా ఉమా సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగినది ఈ సందర్భంగా బోండా ఉమా గారు పార్టీలోకి చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూబీ–త్వరలోనే తరువాయి 2లో..

### కేశినేని నాని ని చూసి

## ఊసర వెల్లి కూడా సిగ్గు పడుతుంది

**టిడిపి నేత బుద్దా వెంకన్న...**

విజయవాడ,మేజర్న్యూస్: కేశినేని నాని ని చూసి ఊసర వెల్లి కూడా సిగ్గు పడుతుంది.రాజకీయాల్లో ఎక్కువ రంగులు మార్చిన చరిత్ర కేశినేని



నానిది.ప్రజారాజ్యం, టిడిపి, లను మోసం చేసిన నాని ... వైసిపి లో చేరి భజ నలు చేస్తున్నారు.పశ్చిమ నియోజకవర్గం లో పర్యటించి సుజనా చౌదరి, చంద్రబాబు పై నోరు పారేసు కుంటున్నాడువెస్ట్ నియోజకవర్గాన్ని బెస్ట్ నియోజకవర్గం చేస్తామని సుజనా చెప్పారు.అర్థం చేసుకోకుండా ఈ సిగ్గులేని నాని నోటి కొచ్చినట్లు వాగుతాడు.

నానికి వాళ్ల అమ్మతో సహా కుటుంబ సభ్యులే మద్దతు ఇవ్వడం లేదు.తమ్ముడు నీకు పోటీగా నిలబడితే..చెల్లి కూడా నీ ఛాయలకు రాలేదు. ఎవరి ద్వారా లబ్ది , సాయం పొందుతాడో వారినే తిట్టడం నాని నైజం. సుజనా చౌదరి వెనుక క్యారేజీలు పట్టుకుని తిరిగేవాడు. సుజనా ద్వారా ఎంత సాయం పొందాడో నాని మరచి పోయాడేమో, మేము దగ్గర ఉండి నాని వేషాలన్నీ చూశాం.2014లో వేసిన అఫిడవిట్ లో శ్రీరామ్ చిట్స్ కు డబ్బులు ఇవ్వాలి,ఐ.ఓ.బి కి ముప్పై కోట్లు బజాయిలు చెల్లించాలి, 2024 అఫిడవిట్ లో కూడా ఇవే అప్పులు రాశాడు.పదేళ్ల కాలంగా ఈ అప్పులు ఎందుకు కట్టలేదు నానీ.నువ్వా ఇతరుల గురించి మాట్లాడేది.నీచ, నికృష్టుడు అనే పదాలకు నాని సరిపోతాడు.డబ్బులు ఎగ్గొట్టినందుకు చీటింగ్ కేసు పెట్టారు.కార్మికులు ను అన్యాయం చేసినందుకు కేసు పెట్టారు.ఈ కేసు విషయం అఫిడవిట్ లో నాని తరువాయి 2లో..

## పోటాపోటీగా ప్రచారాలు

మచిలీపట్నం,మేజర్న్యూస్ :ఎన్నికలు జరిగే రోజులు దగ్గరకు వచ్చాయి. ప్రధాన పార్టీలైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, కూటమి పార్టీలైన తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు గెలుపు కోసం ప్రచారాలను ముమ్మరంగా చేశాయి. గతంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల కంటే ఈ ఎన్నికలు చాలా చాలా ప్రతిష్టాత్మకమైనవి. గత ఎన్నికలకు ఒక్క సారి అవకాశం ఇచ్చి ముఖ్యమంత్రిని చేయండి... ఈ రాష్ట్రాన్ని ఎవ్వరూ ఊహించని విధంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమాలపైనే దృష్టి పెట్టి అన్ని వర్గాల వారిలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తూ వచ్చారు. అయితే, ప్రజలు ఊహించని విధంగా అందరికీ పూర్తిస్థాయిలో సంక్షేమాలను అందించలేక విమర్శలను ఎదుర్కోవలసి వచ్చింది. నవరత్నాల పేరున సంక్షేమాలను అందించారు గానీ అభివృద్ధి విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారు.

ఇక, జగన్మోహన్ రెడ్డి పాలనలో మంత్రులు, శాసనసభ్యులు తమ తమ నియోజకవర్గాలలో ఇష్టానుసారంగా అవినీతికి పాల్పడ్డారు. ఇసుక అక్రమ రవాణా, ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవడం, బినామీ కాంట్రాక్టులు చేయడం, తమకు అనుకూలంగా లేని వారిని జైలుకు పంపించడం.. ఇలా.. అనేక రకాలుగా ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కొన్నారు. వీటికంటే ముఖ్యమైన విషయం – జగన్మోహన్ రెడ్డి పేదలకు మేలు చేయాలని, ఇల్లు లేని వారికి స్థలం, ఇంటి నిర్మాణానికి సహాయం, స్థలం ఉండి ఇల్లు లేని వారికి ఇల్లు కట్టుకోవడానికి ఏర్పాట్లు చేశారు. ఇక్కడే మంత్రులు, శాసనసభ్యులు వందల కోట్లు దోచేసి దాచుకున్నారు. ఇంటి నిర్మాణ స్థలం కొనుగోళ్ళలో ఎకరం 10 లక్షలు, 20 లక్షలు ఉండగా, రైతుల నుంచి ముప్పై, నలభై లక్షలకు కొనుగోలు చేసి రైతులకు మాత్రం మొత్తం ఇవ్వకుండా అవినీతికి పాల్పడ్డారు.



అయినా రైతులు సంతోషంగా ఉన్నారు. ఎందుకంటే ఎకరం ధర తక్కువ ఉన్న రైతులకు మంచి ధరే ఇచ్చి మిగిలింది నాయకులు కైంకర్యం చేశారు. ఈ విషయం రైతులకు జరిగే జరిగింది. అటు రైతులు లాభపడ్డారు, మంత్రులు, శాసనసభ్యులు విపరీతంగా లాభం పొందారు. అయితే, కొనుగోళ్ళు చేసిన వందల ఎకరాలు నివాసయోగ్యానికి అనుకూలంగా లేనందున మొత్తం జరిగిన అవినీతి పై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేశాయి.

రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగింది. అదుపు చేయండని ప్రతిపక్షాలు,ప్రజలు గగ్గోలు పెట్టిన అవినీతికి పాల్పడిన మంత్రులు,శాసనసభ్యులపై ఎటువంటి తరువాయి 2లో..

## అభివృద్ధికి బాటలు వేద్దాం కలిసి రండి

**సుజనా చౌదరి**

విజయవాడ, మేజర్ న్యూస్: పశ్చిమ నియోజకవర్గంలోని కాలనీల్లో అభివృద్ధికి చేయి చేయి కలపండి– విజయాన్ని అందించండి... సమష్టిగా ప్రగతిగా అడుగులేద్దామని ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు.



రాజరాజేశ్వరి పేట జనప్రియ అపార్ట్ మెంట్ వాసుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి విజయవాడ టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అభివృద్ధి కమిటీ పెద్దలు పెరవలి చంద్రశేఖర్, టీడీపీ నాయకుడు మహమ్మద్ రఫీ వారికి ఘన స్వాగతం పలికారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యల వినతి పత్రాన్ని సుజనాకు కమిటీ పెద్దలుఅందజేశారు. బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నామని జనప్రియ అపార్ట్ మెంట్ వాసులు చెప్పారు. తనపై జనప్రియ అపార్ట్ మెంట్ వాసులు చూపిన ఆదరాభిమానాలు మరువలేనివని సుజనా అన్నారు. దశాబ్దాలుగా ఉన్న సమస్యలను తరువాయి 2లో..

### ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే

## దమ్మున్న నాయకుడు జగనన్న

**దేవినేని అవినాష్**

విజయవాడ తూర్పు ,మేజర్ న్యూస్:ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దమ్మున్న నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో 99 శాతం పైగా అమలు చేశాం కాబట్టే దమ్ముగా ధైర్యంగా ప్రజలను ఓట్లు అడుగుతున్నామని తూర్పు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ పేర్కొన్నారు.



ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తూర్పు నియోజకవర్గ పరిధిలోని 9వ డివిజన్,ఎన్టీఆర్ సర్కిల్,పిటింగుల పేట,శ్రీ రామ నగర్ కాలనీ,సబ్ రిజిస్టర్ ఆఫీస్ రోడ్ ప్రాంతాలలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు వెళ్లిన అవినాష్ ప్రభుత్వం చేసిన మంచిని చూసి ఫ్యాన్ గుర్తుకు రెండ్లు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే రాష్ట్రంలో సంక్షేమభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా తరువాయి 2లో..

### ఒక్కసారి అవకాశం ఇవ్వండి

## గుడివాడ రూపు రేఖలు మారుస్తా

**టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము**

గుడివాడ, మేజర్ న్యూస్: ఒక్కసారి అవకాశం ఇవ్వండి గుడివాడ రూపు రేఖలు మారుస్తానని టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము ఓటర్లను కోరారు.





గుడివాడ రూరల్ మండలంలో వెనిగండ్ల రాము ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులతో కలిసి పాత మల్లాయిపాలెంలో ఇంటింటికీ తిరుగుతూ సీఎం తరువాయి 2లో..

## (మొదటిపేజీ తరువాయి)
# పోటాపోటీగా ప్రచారాలు

క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోగా, అటువంటి వారినందరినీ ముఖ్యమంత్రి ప్రోత్స హించారన్న అభిప్రాయం ప్రజలకు కలిగింది.

ఇప్పుడు ఎన్నికలు దగ్గరకు రాగా ఈ విషయాలన్నింటినీ ప్రతి పక్షాలు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయి.

మంత్రులు, శాసనసభ్యులపై వచ్చిన అవినీతిపై ముఖ్యమంత్రి నెగ్గుతేల్చి చర్యలు తీసుకుని, పార్టీ నుంచి సస్పెండ్ చేసి ఉంటే జగన్మోహన్ రెడ్డి ప్రతిష్ట బ్రహ్మాండంగా పెరిగి ఈ ఎన్నికల్లో గెలుపుకు తిరిగి ఉండేది కాదు! కానీ అలా జరగలేదు.

ఇప్పుడు, కృష్ణాజిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను, పార్లమెంటు స్థానాన్ని గెలుచుకోవడానికి జగన్మోహన్ రెడ్డి పెద్ద పథకమే వేశారని చెబుతున్నారు. జిల్లాలో విజయం ఆయనకు ఎంతో ప్రతిష్టాత్మకం. పేర్ని కిట్టు, కొడాలి నాని, జోగి రమేష్ తో పాటు పార్లమెంటు అభ్యర్థి డా. చంద్రశేఖర్ ను గెలిపించుకోవడం ఎంతో ముఖ్యం.

సంక్షేమాలను అందించడంలో దేశంలోనే తమ ప్రభుత్వం మొదటి స్థానంలో ఉందని, మహిళలు తమ ప్రభుత్వాన్ని గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్న అభిప్రాయం ఆ పార్టీ శ్రేణుల్లో ఉంది. జిల్లాల్లో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే అత్యధికంగా సుమారు 30 వేలకు పైగా ఉన్నారు.

ముఖ్యమంత్రి తమ పార్టీ మేనిఫెస్టో ప్రకటించారు. అమ్మ ఒడి 15 వేల నుంచి 17 వేలకు, రైతు భరోసా 13,500 నుంచి 16 వేలకు, వృద్ధాప్యపు పెన్షన్ 3000 నుంచి రెండు విడతలలో 3500 లకు పెంచనున్నట్లు వెల్లడించారు. కొత్త రోడ్లు, రోడ్ల మరమ్మతులకు ప్రత్యేక శ్రద్ధ చూపనున్నట్లు చెబుతున్నారు.

ఇక, కూటమిలో భాగంగా తెలుగుదేశం పార్టీ బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కరికి ఏడాదికి 15 వేలు, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి రైతుకు ఏటా ఇరవై వేలు ఆర్థిక సహాయం, 20 లక్షల మంది యువతకు ఉపాధి, నిరుద్యోగులకు నెలకు 3000 భృతి, మూడు ఉచితంగా సిలిండర్లు, బీసీలకు రక్షణ చట్టం, ఇలా చంద్రబాబు నాయుడు పలు పథకాల ద్వారా ప్రజలకు సేవ చేయడానికి ముందుకు రానున్నారు. ఈ పథకాలు తమకు అనుకూలంగా ఉండి అధికారంలో కొస్తామన్న నమ్మకం ఉంది.

ఇప్పటికే జిల్లాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, కూటమి పార్టీలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితిని బట్టి ఆ రెండు పార్టీలు నువ్వా? నేనా? అన్నంతగా పోటీ పడుతున్నాయి. అంతిమంగా ఓటర్లను ఏ పార్టీ ఎక్కువగా ప్రభావితం చేస్తాయో ఆ పార్టీకే విజయం అన్న అభిప్రాయం కలుగుతోంది. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేసే ఒక్కో ప్రధాన పార్టీ అభ్యర్థి 20 కోట్లకు తక్కువ కాకుండా గెలుపు కోసం వ్యయం చేస్తారన్న ప్రచారం ప్రజల్లో ఉంది. ఆ ముచ్చటపై సవివరంగా మరోసారి.

# ఊసర వెల్లి కూడా సిగ్గు పడుతుంది

ఓఎందుకు రాయలేదు.మోసం చేసిన నాని నామినేషన్ ను

తిరస్కరించాలి.కేశినేని నాని చీటర్, 420 అందుకే అనేక మందిని మోసం

చేశాడు.ఆస్తులు , అప్పులు రాసిన నాని.. కేసులు ఎందుకు రాయలేదు. అప్పులు తీసుకుని ఎగ్గొట్టే చరిత్ర నీది... నువ్వు పెద్ద చీటర్‌వి,అందుకే నిన్ను చంద్రబాబు మెడ పట్టి బయటకు గెంటేశారు.ఈ విజయవాడ కు పట్టిన దరిద్రం కేశినేని నాని.కేసుల విషయం దాచిన కేశినేని నాని పై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం.నానీ... నీకు దమ్ముంటే, నిజాయితీ ఉంటే... నీ ఆస్తులు అమ్మి అయినా అప్పులు కట్టాలి కదా.నీ దగ్గర పని చేసే ఉద్యోగులు, కార్మికులకు జీతాలు ఎగ్గొట్టావు,వారి కష్టాన్ని దోచుకుని... మేడలు కట్టావు,సిగ్గు, శరం ఉందా.... నువ్వా క్యారెక్టర్ గురించి మాట్లాడేది.నీకు డబ్బులు ఇచ్చిన వారికి అప్పులు చెల్లించి అప్పుడు రా... నిజాయితీ ఒప్పుకుంటాం.దొంగే దొంగ అన్న విధంగా నాని వ్యవహారం ఉంది.

**చీటింగ్ కేసులు ఉన్న నాని పోటీకి అనర్హుడు:**

పశ్చిమ నియోజకవర్గం లో టిడిపి కార్యకర్తలు కష్టం తో కేశినేని నాని ఎంపి అయ్యాడు.మేమంతా కూలీలు లాగా, నాని జాగీరు లాగా మాట్లాడతాడు.ఏరోజు అయినా పేదలకు నీ సొంత డబ్బులు సాయం చేశావాచంద్రబాబు, సుజనా చౌదరి వెనుక తిరిగిన చరిత్ర మరచిపోవద్దు క్యారేజీలు మోసుకెళ్లి పబ్బం గడుపుకున్న నీచుడు నానినీకు తప్పకుండా ప్రజలు తగిన బుద్ధి చెబుతారు.అబద్దపు అఫిడవిట్ పెట్టిన నాని.. అసలు పోటీ లో లేకుండా చేయాలని కోరుతున్నాం.కేశినేని నానీ బతుకే లాలూచీ బతుకు.. అందరూ అర్థం చేసుకోవాలని కోరుతున్నాం.సుజనా చౌదరి స్థానికుడు కాదని ప్రచారం చేస్తున్నారు.తాతల కాలం నుంచి సుజనా కుటుంబం విజయవాడ పార్లమెంటు పరిధిలో ఉన్నారు.కేశినేని నాని ఇల్లు మచిలీపట్నం పార్లమెంటు లో ఉంది.ఓటమి భయం తో, చేతకానివాళ్లే ఇలాంటి అనవసర అంశాలను వివాదం చేసి లబ్ధి పొందుతారు.నానికి ప్రజా సేవ కోసం కాదు... అప్పులోళ్ల నుంచి రక్షించుకునేందుకు ఎంపి పదవి ని అడ్డు పెట్టుకుంటున్నాడు.నాని కి ఉన్న అవలక్షణాలు అన్నీ ఎదుటి వాళ్లకు ఆపాదించడమే అతని నైజం.



# సుపరిపాలనను తీసుకువస్తాం

చంద్రబాబునాయుడు సుపరిపాలనను తీసుకువస్తాం అని మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టోలో మహాశక్తి పథకం,తల్లికి వందనం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, పథకాలను వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సెంట్రల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, వివెంసి కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి,చిన్న, నరేంద్ర నాయుడు,%% నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి బాటలు వేద్దాం కలిసి రండి

పరిష్కరించి రాజరాజేశ్వరి పేటను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. జనప్రియ అపార్ట్ మెంట్ వాసులు తక్షణ పరిష్కారం కోసం యాబై శాతం డిస్కౌంట్ తో సుజనా ట్రస్ట్ నుంచి మినీ ఎలక్ట్రికల్ బస్సు ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు నియోజవర్గంలోని సమస్యల పరిష్కారం కోసం 22డివిజన్లలో ఎంపీ, ఎమ్మెల్యే కార్యాలయాలను ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటానన్నారు. ఎన్డీఏ కూటమిని గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి అందరూ ఐక్యంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు.

కేశినేని శివనాద్ మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ పరిధిలో ఎన్నో సమస్యలు దర్శనమిస్తున్నాయని వీటిని పరిష్కరించడంతో పాటు వెనుకబడిన పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే ధ్యేయంగా కృషి చేస్తామని అన్నారు. ఎన్డీఏ కూటమిని గెలిపించుకుని కలల రాజధాని అమరావతిని నిర్మించుకుందామని అన్నారు. ప్రజలందరూ భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, సీనియర్ నేత పైలా సోమినాయుడు, జనప్రియ అపార్ట్ మెంట్ వాసులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దమ్మున్న నాయకుడు జగనన్న

అమలు జరిగాయని అందుకే ప్రచారంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని తమ మద్దతు తెలియజేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం లో ఎమ్మెల్యే, ఎంపీ,మేయర్, కార్పొరేటర్ అందరూ ఆ పార్టీ వారు ఉండి కూడా ఈ ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు అని విమర్శించారు. కానీ నేడు మాకు ఏ పదవులు లేకపోయినా చిత్తశుద్ధితో అభివృద్ధి చేసి చూపించామని ఈ ఎన్నికల్లో మాకు అవకాశం ఇవ్వలని అభ్యర్థించారు. నిన్న ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఖచ్చితంగా అమలు చేసే వాటినే జగన్ గారు ప్రకటించారు అని, ప్రతిపక్ష టీడీపీ వారి లాగా మోసం చేసే హామీలను ఇవ్వలేదని అన్నారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ముందు గద్దె ఫొటోలకు పోజులిస్తూ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటు అని విమర్శించారు. ప్రజల మద్దతు తో ఈ ఎన్నికల్లో వైసీపీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని అవినాష్ ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ ఇంచార్జ్ వల్లూరు ఈశ్వర ప్రసాద్,డివిజన్ అధ్యక్షులు గద్దె కళ్యాణ్



మరియు వైసీపీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడివాడ రూపు రేఖలు మారుస్తా

జగన్ ప్రభుత్వ అసమర్థత, ఎమ్మెల్యేగా కొడాలి నాని చేసిన దోపిడీలు, అరాచకాలను ప్రజానీకానికి వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు కలిగే ప్రయోజనాలను ప్రజానీకానికి తెలియజేశారు. గ్రామంలోని బాబా వారి దర్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజలు రాజధానిగా అమరావతే కోరుకుంటు న్నారు

**–56వ డివిజన్ జెపి అపార్ట్మెంట్ సభ్యులతో ఆత్మీయ సమావేశం**

**–ముఖ్యఅతిథులుగా పాల్గొన్న కేశినేని శివనాథ్, సుజనా చౌదరి**

విజయవాడ, మేజర్‌న్యూస్ : జగన్ మూడు రాజధానుల పేరుతో రాష్ట్రంలో విభేదాలు సృష్టించటానికి ప్రయత్నించాడు. అమరావతి నిర్మాణాన్ని నిలిపేశాడు. చంద్రబాబు అభివృద్ధిని ఒక ప్రాంతానికే పరిమితం చేయరనే విషయం ప్రజలకు తెలుసు. అందుకే రాష్ట్ర ప్రజలందరూ అమరావతి రాజధానిగా వుండాలని కోరుకుంటున్నారని టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ చెప్పారు.పశ్చిమనియోజకవర్గం 56వ డివిజన్ ఓల్డ్ రాజరాజేశ్వరిపేటలోని జనప్రియ అపార్ట్మెంట్ వాసులతో ఆదివారం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేశినేని శివనాథ్, బిజెపి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనప్రియ అపార్టమెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు పెరిమినేని చంద్రశేఖర్ అపార్ట్మెంట్ వాసులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించవల్సిందిగా అభ్యర్ధన పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ నియోజకవర్గానికి కేంద్రమంత్రి గా పనిచేసిన సుజనా చౌదరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయటం అదృష్టం అన్నారు. రాష్ట్రం విడిపోయినప్పుడు లోటు బడ్జెట్ లో వున్న కూడా చంద్రబాబు నాయుడు పశ్చిమ నియోజకవర్గాన్ని కొంతమేర అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. 2014-19 లో వాణిజ్య కేంద్రమైన విజయవాడలో బ్రహ్మాండంగా వ్యాపారాలు జరిగేవి. 2019 తర్వాత జగన్ పాలనలో విజయవాడ అభివృద్ధి చాలా వెనకబడిందన్నారు. అమరావతి నిర్మాణం కొనసాగి వుండివుంటే విజయవాడ నగరాభివృద్ధి జరిగేది. నగరాభివృద్ధి జరిగి వుంటే ఉద్యోగావకాశాలు పెరిగేవి. అభివృద్ధి, సంక్షేమం అందించటంతో పాటు నగరాభివృద్ధి కూడా చాలా ముఖ్యమన్నారు. అలాగే జనప్రియ అపార్ట్మెంట్ వాసులు కోరినట్లు అధికారంలోకి రాగానే నాలుగైదు నెలలో మినీ సెట్విన్ బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో సుజనా చౌదరికి కమలం గుర్తుపై, ఎంపి అభ్యర్థిగా తనకి సైకిల్ గుర్తు పై ఓటు వేసి ఎన్డీయే భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం సుజనా చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ఏర్పాటు కావటానికి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేశారని తెలిపారు. కులం, మతం చూసి ఓటు వేయకూడదు..నాయకుడి సామర్థ్యం, సమర్ధత చూసి ఓటు వేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ మురుగుర్తి ఈశ్వర్ యాదవ్ , క్లస్టర్ ఇన్చార్జ్ ధనేకుల సుబ్బారావు, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, కనకదుర్గ ఆలయ మాజీ చైర్మన్ పైలా సోమినాయుడులతో పాటు బిజెపి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# జగన్ మ్యానిఫెస్టో మోసం...టీడీపీ మ్యానిఫెస్టో సూపర్

### 3వ డివిజన్లో ఎన్నికల ప్రచారంలో గద్దె రాజేష్

విజయవాడ తూర్పు ,మేజర్ న్యూస్:వైఎస్.జగన్మోహన్రెడ్డి ప్రజలను మళ్ళీ మోసం చేసే విధంగా వైఎస్సార్సీపీ మ్యానిఫెస్టో ఉందని, తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టో ప్రజలకు



సంక్షేమం చేకూర్చేవిధంగా ఉందని జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ కుమారుడు గద్దె రాజేష్ అన్నారు.తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ ఆదివారం ఉదయం పాత పంచాయితీ ఆఫీస్ ఏటీఎం దగ్గర నుంచి గద్దె రామమోహన్ కుమారుడు గద్దె రాజేష్, గద్దె క్రాంతికుమార్లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్ళి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి, వాటి వల్ల జరిగే లబ్ధిని గురించి విపులంగా కరపత్రాలను అందచేసి వివరించారు. ఈ సందర్భంగా గద్దె రాజేష్ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో నవరత్నాలు అంటూ రాష్ట్ర ప్రజలనువైఎస్.జగన్మోహన్రెడ్డి మోసం చేశాడని, ఇప్పుడు మళ్ళీ ప్రజలను మోసం చేయడానికి నవరత్నాలు-2 అంటూ కొత్త మ్యానిఫెస్టో పేరుతో జగన్మోహన్రెడ్డి వస్తున్నాడని అన్నారు. జగన్మోహన్రెడ్డి మ్యానిఫెస్టోలోని ఏ ఒక్క అంశాన్ని గత ఐదు సంవత్సరాలుగా సరిగా అమలు చేయలేదన్నారు. మద్యనిషేదం అమలు చేయలేదని, యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదని, అర్హులైన పేదలకు కూడా సంక్షేమ పథకాలు ఇవ్వలేదని, అమ్మఒడి ని సక్రమంగా అమలు చేయలేదని చెప్పారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే ఫించను లబ్ధిదారులకు నెలకు రూ.4 వేలను లబ్దిదారుల ఇంటి దగ్గరకు వచ్చి అందచేస్తారని చెప్పారు. రాష్ట్రంలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500లు చొప్పున సంవత్సరానికి రూ.18 వేలు అందచేస్తామన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకరాన్ని కల్పిస్తామని చెప్పారు. బడికి వెళుతున్న ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు ఇస్తామని, కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంత మందికి ఒకొక్కరికి రూ.15 వేలు చొప్పున ఇస్తామని వివరించారు. ప్రతి ఇంటికి ఉచితంగా మంచినీటి కుళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. ఈ పథకాలు అన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేస్తామని, జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం మాదిరిగా చిన్నపాటి కారణాలను చూపించి పథకాలను ఆపమని స్పష్టం చేశారు. జనసేన, బీజేపీ బలపరిచిన తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహనన్ను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలపించాల్సిందిగా కోరారు.

జనసేన నాయకులు గుత్తికొండ కృష్ణమోహన్ మాట్లాడుతూ గద్దె రామమోహన్ ఒక నిబద్ధతతో పనిచేసే వ్యక్తి అని, ఎవరకీ కూడా హానితలపట్టాలనే ఆలోచన కూడా ఆయన కలలోకూడా ఊహించరన్న విషయం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసున్నారు. మంచి



చేసే వారికి, మంచి వారికే తూర్పు ప్రజలు అండగా ఉంటారని, దాన్ని గత రెండు ఎన్నికల్లో రుజువుచేశారని, 2024లో రెట్టింపు మెజార్టీ ఇచ్చి మరొక్కసారి రుజువుచేసేందుకు తూర్పు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో తాడి బాబూరావు, యలమంచిలి పండు, పులదాసు మారుతీమోహన్, ఈశ్వర్ పేరేపి, గుణమాల రాజశేఖర్, బండి కోమలి, మురారి బాలజీ ప్రసాద్, గోవిందరాజు భాస్కర్, శ్యామ్, తాడి విజయకుమార్ తదితరులు ఉన్నారు.

# పేదల సంక్షేమానికి సైకిల్ గుర్తుకే ఓటు వేయండి

### -గంగినేనిలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

### -ఓట్లను అభ్యర్థించిన తెదేపా అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ

జి.కొండూరు, మేజర్ న్యూస్:పేదల సంక్షేమానికి అందరూ సైకిల్ గుర్తుకే ఓటు వేయాలని మైలవరం తెదేపా మహాకూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు విజ్ఞప్తి చేశారు.జి.కొండూరు మండలం



గంగినేనిపాలెం గ్రామంలో తెదేపా కూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ గారు

ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచార రథంపై పర్యటిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఆంజనేయస్వామి గుడిలో, ముత్యాలమ్మ అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.ప్రతిఒక్కరూ సూపర్ సిక్స్ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేయండి.టీడీపీ కూటమి మేనిఫెస్టో ప్రకారం పథకాలు.వాలంటీర్లకు నెలకు రూ.10 వేల గౌరవ వేతనం.అవ్వాతాతలకు పింఛన్లు రూ4,000లకు పెంపు.దివ్యాంగుల పింఛన్ రూ.6000లకు పెంపు.రాష్ట్రంలో మహిళలకు నెలకు రూ.1500లు.ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం.నిరుద్యోగులకు నెలకు రూ.3000ల నిరుద్యోగ భృతి.తల్లికి వందనం- ఒకో బిడ్డకు రూ.15000లు.ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు. రైతులకు ఏటా రూ.20 వేలు.ఉద్యోగాలు కల్పన, మెగా డీఎస్సీ అమలు.ఇంకా అభివృద్ధిలో ఏపీని అగ్రస్థానంలో ఉంచుతాం. చంద్రబాబునాయుడు తోనే ఏపీ అభివృద్ధి సాధ్యం.పవన్ కళ్యాణ్ ఆశయాలను నెరవేర్చుదాం.మహాకూటమి విజయానికి అందరి సహకారం అవసరం.తనతో పాటు విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) గారికి కూడా సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జన సైనికులు, వీర మహిళలు, బీజేపీ, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా భవానీ దేవస్థానం ఆలయ పునః నిర్మాణానికి శంకుస్థాపన

### భూమి పూజ చేసిన కేశినేని శివనాథ్ (చిన్ని)

విజయవాడ, మేజర్ న్యూస్ : పశ్చిమ నియోజకవర్గం భవానీపురం కరకట్టపైన వున్న శ్రీ దుర్గా భవానీ దేవస్థానం ఆలయ పునఃనిర్మాణ



శంకుస్థాపన మహోత్సవం ఘనంగా జరిగింది. బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ ఈ కార్యక్రామానికి ముఖ్య అతిథిగా హాజరై, ఆలయ పునః నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. శ్రీ దుర్గా భవానీ దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తాడి శకుంతల, 40వ డివిజన్ టిడిపి ప్రెసిడెంట్ పి.వి.సుబ్బయ్య, కందికంటి శ్రీనివాసరావు, పలంటి గంగాధర్, నల్లూరి రవికుమార్, గుడూరి కొండయ్య, టిడిపి డివిజన్ ఇన్ చార్జ్ నర్లపనేని రవికుమార్, బిజెపి డివిజన్ ఇన్ చార్జ్ శ్యామ్ సుందర్, దేవాలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు గిడుతూరి రాజు, ప్రెసిడెంట్ గంటా శ్రీనివాసరావు, సెక్రటరి నెమలి ప్రసాద్, కోశాధికారి పైడి పైడరాజు పాల్గొన్నారు.



# దేవినేని అవినాష్ కుటుంబ సభ్యులు ప్రచారం

విజయవాడ తూర్పు ,మేజర్ న్యూస్:ఆదివారం ఉదయం ఎన్నికల ప్రచారంలో భాగంగా తూర్పు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ కుటుంబ సభ్యులు నియోజకవర్గ పరిధిలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా



నియోజకవర్గ పరిధిలోని 11వ డివిజన్,ఏపీఐఐసీ కాలనీ ప్రాంతాలలో దేవినేని క్రాంతి,12వ డివిజన్,యార్లగడ్డ అప్పారావు స్ట్రీట్,కాకతీయ బజార్,అశోక్ నగర్ ప్రాంతాలలో దేవినేని సుధీర,కేశినేని హైమ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు తిరిగి ఎన్నికల ప్రచారం చేసుకొంటూ ఫ్యాన్ గుర్తుకు రెండ్లు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కో అప్షన్ సభ్యులు ముసునూరు సుబ్బరావు,11వ డివిజన్ ఇంచార్జ్ పర్వతనేని పవన్,12వ డివిజన్ ఇంచార్జ్ మాగంటి నవీన్ మరియు డివిజన్ అధ్యక్షులు,వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘంవారి ఆత్మీయ సమావేశంలో జోగి రమేష్

ఉయ్యూరు, మేజర్ న్యూస్:ఈ రోజు(28/04)న పట్టణంలో వున్నా వూరస్ కన్వెన్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన పట్టణ ఆర్యవైశ్య సంఘాల వారి ఆత్మీయ సమావేశ కార్యక్రమం పాల్గొన్న, వివిధ సమస్యలపై సమీక్ష



నిర్వహించి,వాటికి త్వరలో పరిష్కారం చూపుతాను హామీ ఇచ్చినఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు మరియు పెనమలూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త జోగి రమేష్. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం వారు తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై జగన్ నిజ స్వరూపం బయటపడింది

### ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య

నందిగామ, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్:నా ఎస్సీలు అంటూ నిత్యం మైకు ముందు దళితులపై ప్రేమ ఒలకబోస్తున్నట్లు నటించే సీఎం జగన్ నిజ స్వరూపం ఏమిటో మరోసారి బయటపడిందని, మాటలతో మాయచేసి, చేతలతో గొంతు కోస్తారని నిరూపితమైందని నందిగామ నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి తంగాల సౌమ్య పేర్కొన్నారు.దళితులంతా ఐక్యమై జగన్ను



గద్దె దించాలని, దళితులకు మేలు కలగాలంటే చంద్రబాబు సీఎం కావాలన్నారు.పేరుపోగు వెంకటేశ్వర రావు (మాదిగ), ఏపీ ఎంమార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ వర్గీకరణ విషయంలో జగన్ మాదిగలను మోసం చేశారని.. సుప్రీంకోర్టులో వర్గీకరణ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేటును కూడా పెట్టలేదని విమర్శించారు.ఆదివారం నందిగామ పట్టణంలో ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో పాల్గొని సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి అభ్యర్థులను గెలిపిద్దాం.. మాదిగ, ఉపకులాల సమగ్రాభివృద్ధిని సాదిద్దాం అంటూ కరపత్రాలను ఆవిష్కరించారు.మాదిగల సంక్షేమాన్ని జగన్ గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు.మాదిగలంతా వచ్చే ఎన్నికల్లో కూటమి గెలుపు కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలోకి విస్తృతంగా చేరికలు

## పసుపు కండువాలు కప్పి టిడిపిలోకి చేర్చుకున్న తెదేపా అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్

జి.కొండూరు మేజర్ న్యూస్:మైలవరం నియోజవర్గంలో వలసల పరంపర కొనసాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీలోకి వరదలా వచ్చి చేరుతున్నారు.గంగినేని వైసీపీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు కాలంగి అర్జున్ రావు, వైసీపీ నాయకులు కొమ్మన బోయిన



ఆదియ్య, కొమ్మన బోయిన పిచ్చయ్య, నక్కనబోయిన రమేష్, జోజి, సుబ్బారావు, సాంబయ్య, సైదా, చొప్పవరపు చలపతి, రాఘవులు, సుభాని, త్రిలోక్ నాథ్, మర్రి ఆదినారాయణ, మర్రి వెంకటేశ్వరరావు, తదితరులు టీడీపీలో చేరారు. మైలవరం తెలుగుదేశం పార్టీ మహాకూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ గారు వారందరికీ పసుపు కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలో చేర్చుకున్నారు. ఎమ్మెల్యే కెపి గారిపై అభిమానంతో పాటు, తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ మహాకూటమి మేనిఫెస్టో నచ్చి టిడిపిలో చేరుతున్నట్లు వారు వెల్లడించారు.

# టిడ్కో లబ్ధిదారుల సమస్యలన్నీ పరిష్కరిస్తాం

## టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము

గుడివాడ, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే కొడాలి నాని టిడ్కో గృహాల విషయంలో లబ్ధిదారులను మోసం చేశాడని తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అక్కడ సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని గుడివాడ టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలో ప్రజావేదికలో టిడ్కో లబ్ధిదారులతో సమీక్ష సమావేశాన్ని మాజీ మంత్రి, పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాజ్జీ, జనసేన ఇన్చార్జి



బూరగడ్డ శ్రీకాంత్ లతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడ్కో గృహాలకు అన్ని మౌళిక వసుతులు కల్పిస్తామన్నారు. త్రాగునీరు ఏర్పాటు, పోలీసు స్టేసన్, క్రీడా ప్రాంగణం, ప్రత్యేకంగా బస్టాండు, తదితర వసతులను కల్పిస్తామన్నారు. అనంతరం వైసిపి నాయకలు 100 మందికి టిడిపి పార్టీ కండువాలు కప్పి వెనిగండ్ల టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగం ప్రసాద్, బుజ్జి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వం లోనే రాష్ట్ర అభివృద్ధి: విమల భాను

జగ్గయ్యపేట, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్: పేద బడుగు, బలహీన వర్గాలు, గిరిజనుల అభివృద్ధి సంక్షేమం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలపరచాలని విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను అన్నారు.పట్టణంలోని 24 వ వార్డు,మిట్టగూడెం నందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ, ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని తెలియపరుస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైసిపి ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి సాధించిందని ఆమె తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్ళి ఎంపీగా కేశినేని నాని ని, ఎమ్మెల్యేగా సామినేని ఉదయభాను ని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.



# టీడీపీ సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి

## 5వ డివిజన్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో గద్దె అనురాధ

విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్: చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సూపర్ సిక్స్ పేరుతో అమలు చేసే సంక్షేమ పథకాల వల్ల ప్రతి ఇంటిలోని వారికి ఎంతో లబ్ది చేకూరుతుందని కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ మాజీ



చైర్పర్సన్ గద్దె అనురాధ అన్నారు.ఆదివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్ పరిధిలో కొండ ప్రాంతం, ఫిల్మ్ కాలనీలో కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జనసేన, బీజేపీలు బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన ్, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆమె ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ గద్దె రామమోహన్ ఎమ్మెల్యేగా ఈ ప్రాంతంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి రెండు వాటర్ ట్యాంక్లను నిర్మాణం చేయించారని, మరో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేశారని చెప్పారు. జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చి ఆ ట్యాంక్ నిర్మాణ పనులను నిలిపివేశారన్నారు. ఈ ప్రాంతంలో రోడ్లు అన్ని కూడా నిర్మాణం చేయించామని అన్నారు. హైదరాబాద్ లోని ఫిల్మ్ కాలనీ మాదిరిగా మన విజయవాడ నగరంలోని ఫిల్మ్ కాలనీని తీర్చిదిద్దిన ఘనత గద్దె రామమోహన్దేనని అన్నారు. ఈ



డివిజన్లో సుమారు ఏడు కోట్ల రూపాయల వ్యయంతో రోడ్లను నిర్మాణం చేశామన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల వల్ల ప్రతి ఇంటిలోను ఎంతో సంక్షేమం జరుగుతుందని అన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బడికి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు ఇస్తామని కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఇస్తామని చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న కల్తీ మద్యాన్ని, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తు పదార్థాలను అరికడతామన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాగానే ఏడాదికి 20 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, ఉద్యోగం రాని యువతకు నిరుద్యోగభృతి ఇస్తామని చెప్పారు. యువతకు ఉద్యోగాలు రావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు.

పార్టీ డివిజన్ అధ్యక్షుడు నందిపాటి దేవానంద్ మాట్లాడుతూ కొండ ప్రాంతంలో మంచినీటి సమస్య పరిష్కారం కోసం గద్దె రామమోహన్ ఎంతో కృషి చేశారన్నారు. గద్దె రామమోహన్కు ఎక్కడ మంచి పేరు వస్తోందోనని ఈ డివిజన్ లో మూడో వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులను వైఎస్సార్సీపీ నాయకులు నిలిపివేయించారన్నారు. ప్రజలపై మోయలేని భారాలను జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం మోపిందన్నారు.. జగన్మోహన్రెడ్డి విడుదల చేసిన మ్యానిఫెస్టో ప్రజలను మోసం చేసేదిగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో గద్దె రామమోహన్ ను తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా మూడో సారి, కేశినేని శివనాథ్ను విజయవాడ ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో గుమ్మడి గురుప్రసాద్, జాస్తి సతీష్, అలిబిల్లి రామకృష్ణ, కోడూరు సుబ్రమణ్యం, యలమంచిలి రాజేష్, వెంకటేశ్వ రెడ్డి, పి. సాయి, షేక్, షరీఫ్, రాచమల్ల ఆంజనేయులు, తలుపూరి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# రాధ మాధవ అపార్ట్మెంట్స్ మెంబర్స్ తో ఆత్మీయ సమావేశం

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేశినేని శివనాథ్**
**-ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి**
**-ఈ ఎన్నికలు అహంకారానికి ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు**

విజయవాడ, మేజర్న్యూస్:వైసిపి విడుదల చేసిన మ్యానిఫెస్టోలో సంక్షేమం ఎక్కడా లేదు. అంతా నీరసమే కనిపించింది. జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది. 99 శాతం హామీలు నెరవేర్చినట్లు చెబుతున్న జగన్..కనీసం పది



శాతం హామీలు కూడా నెరవేర్చలేదు. పైగా లబ్ధి దారుల సంఖ్య తగ్గించేందుకు అనేక నిబంధనలు పెట్టాడు.. ఈ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలు కుటుంబాల మధ్య కాదు..రాష్ట్రాన్నిసర్వనాశనం చేసిన సైకో జగన్ కి, సంక్షేమం అందించే చంద్రబాబుకి జరుగుతున్నాయని బిజెపి జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివానథ్ అన్నారు.తూర్పు నియోజకవర్గం 8వ డివిజన్ పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్ లో గల రాధా మాధవ్ అపార్ట్మెంట్ లో రాధ మాధవ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేశినేని శివనాథ్ కి అసోసియేషన్ సభ్యులు ఘనస్వాగతం పలికారు. గెటెడ్ కమ్యూనిటీలో గల ఆంజనేయ స్వామి ఆలయం, జైన్ మందిరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేశినేని శివనాథ్ అసోసియేషన్ మెంబర్స్ తో కలిసి అల్పాహార విందులో పాల్గొన్నారు. ఆ తర్వాత కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఈ ప్రాంతం



చూస్తుంటే మిని ఇండియాలా కనిపిస్తుందన్నారు. దేశానికి ఆదాయం ట్యాక్స్ ల రూపంలో వ్యాపారస్తుల వల్లే వస్తుందని తెలిపారు. అందువల్ల వ్యాపారస్తులు బాగుంటేనే దేశం, రాష్ట్రాలు బాగుంటాయి. బిజినెస్ పర్సన్స్ ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఆనందంగా వ్యాపారం చేసుకునే వాతావరణం చంద్రబాబు నాయుడు కల్పిస్తారని హామీ ఇచ్చారు. వాణిజ్య కేంద్రమైన విజయవాడ నగరంలో టూరిజం అభివృద్ధి చేస్తాము..దీని వల్ల ట్రాన్స్ ఫోర్ట్ రంగం, నిర్మాణ రంగం ఊపందుకుంటాయన్నారు. ప్రతి ఒక్కరూ మే 13వ తేదీ తప్పకుండా ఓటు వేయాలని కోరారు. ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా గద్దె రామ్మోహన్ ను, ఎంపి అభ్యర్థిగా తనని సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో రాధమాధవ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, సెక్రటరీ అనూప్, అసోసియేషన్ సభ్యులు అలూరి రాధకృష్ణ, సంజయ్ మెహత, మనోజ్ ముగ్ధ, గణేష్ గుప్తా, సందీప్ లతో పాటు గద్దె కార్తీక్, గద్దె క్రాంతి, పుట్టగుంట సతీష్, ఎల్.వి.శ్రీనివాస రావు పాల్గొన్నారు.

# అండర్ పాస్ ద్వారా ట్రాఫిక్ మళ్ళించండి

## జనసేన నాయకుడు సారథిబాబు

గుడివాడ, మేజర్ న్యూస్: రైల్వే ఫ్లైఓవర్ బిడ్జి పనులతో ప్రయాణికులు, వాహనదారులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రత్యామ్నయం మార్గం ఉన్నప్పుటికి ఎమ్మెల్యే, రెవెన్యూ, మున్సిపల్, రైల్వే అధికారులు నిర్లక్షం గా వ్యవహరించడం వల్లే ట్రాఫిక్ సమస్య వచ్చిందని జనసేన నాయకుడు పాలంకి సారథిబాబు ఆరోపించారు. బాపూజీనగర్ లోని అండర్ పాస్ వద్ద ఆదివారం అయన విలేకర్లుతో మాట్లాడుతూ బాపూజీనగర్, లక్ష్మీనగర్ కాలనీ వద్ద గతంలో రైల్వే అధికారులు రైల్వే ట్రాక్ కింద అండర్ పాస్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేడు పట్టణంలో జరుగుతున్న ఫ్లైఓవర్ బిడ్జి పనుల వల్ల ప్రయాణికులు, వాహనదారులు రైల్వేగేట్ వల్ల గంటల తరబడి నిలబడ వలసి వస్తుందన్నారు. దీనివల్ల ఎండలో అనేక మంది అనార్యోగల బారిన పడుతున్నరని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పుటికైన సంబధిత అధికారులు చొరవ చూపి అండర్ పాస్ను వినియోగంలోకి వచ్చేల చర్యలు తీసుకోవలని ఆయన డిమాండ్ చేసారు. సారధి కోరారు. ప్రయాణికుల సమస్య కళ్ల ముందే కనిపిస్తున్నప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడంపై సారధి ఆగ్రహం వ్యక్తం చేశారు.



# జగన్ దొంగ- నమ్మొద్దు అంటున్న చెల్లెలు షర్మిల

**-టీడీపీ ప్రభుత్వంలో లబ్ధిదారులకు నెలకు రూ.4 వేలు ఫించను**

**-6వ డివిజన్లో ఎన్నికల ప్రచారంలో గద్దె రామమోహన్**

విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ : జగన్మోహన్రెడ్డి దొంగ, హత్యలు చేసే మనస్తత్వం ఉందని ఆయన సొంత చెల్లి షర్మిల బహిరంగంగా చెబుతోందని తూర్పు నియోజకవర్గ గద్దె రామమోహన్ అన్నారు. అందువల్ల వచ్చే ఎన్నికల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విజన్ ఉన్న నాయకులు నారాచంద్రబాబునాయుడికి ఓట్లు వేసి గెలిపించుకుందామని అన్నారు.తూర్పు నియోజకవర్గ పరిధిలోని 6వ డివిజన్ నిమ్మతోట సెంటర్, బాల భాస్కర్ నగర్ కోండ ప్రాంతాల్లో ఆదివారం ఉదయం గద్దె రామమోహన్ జనసేన నాయకుడు అమ్మిశెట్టి వాసు, బీజేపీ, టీడీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు, ఎంపిగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆయన కోరారు.ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి ప్రకటించిన మ్యానిఫెస్టోతోనే ఆయన మోసకారి అని అర్థం అయ్యిందన్నారు. మద్యనిషేదం చేస్తానని చెప్పిన జగన్మోహన్రెడ్డి మద్యనిషేదం చేయకుండా కల్తీమద్యం విక్రయిస్తూ ఐదు లక్షల మంది మరణానికి కారణమాయ్యారని, మరో 35 లక్షల మంది నరాలబలహీనతతో బాధ పడుతున్నారని చెప్పారు. 2029 సంవత్సరంలో రూ.3500 పింఛను ఇస్తానని జగన్ చెబుతున్నాడని, అప్పుడు ఎలక్షన్ సీజన్ కాబట్టి అప్పుడు ఇస్తానని అంటున్నాడన్నారు. కాని వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచి చంద్రబాబునాయుడు లబ్దిదారులకు నెలకు రూ.4 వేలు ఫించను ఇంటికి తీసుకువచ్చి అందచేస్తామని చెప్పారు. సాదారణ పెన్షన్ కంటే వికలాంగలుకు ప్రత్యేకంగా ఎక్కవ పెన్షన్ ఇవ్వడం జరిగేదని, ఒక్క జగన్మోహన్రెడ్డి ఒక్కరే వికలాంగులకు, సాదారణ ఫించను దారులకు ఒకే విధంగా ఇచ్చి వికలాంగులను మోసం చేశారన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు నెలకు రూ.6 వేలు ఇస్తామని చెప్పాడన్నారు. జగన్ పాలనలో



కొండలు, మైనింగ్, ఇసుక కరిగిపోతున్నా యన్నారు. రాష్ట్రంలో ఇసుక దొరక్క రోజువారి కూలీలు అవస్థలు పడుతున్నారన్నారు. జగన్ సొంత చెల్లి షర్మిల్ జగన్ దొంగ అని, హత్యలు చేసే మనస్థత్వం ఉందని చెబుతున్నారన్నారు. జగన్ తల్లి విదేశాలకు పారిపోయిందన్నారు. డబ్బులతో నాయకులను కొనాలని చూస్తున్నారని పేదల గుండెల్లో పుట్టిన పార్టీ టీడీపీ, పవన్ కళ్యాణ్ అభిమానుల్లోని ప్రేమలో నుంచి పుట్టిన పార్టీ జనసేన అని అన్నారు. మన రాజధాని అమరావతిని మనం కాపాడుకుంటే మనల్ని ఆ రాజధానే కాపాడుతుందని అన్నారు. వ్యాపారస్తులకు వ్యాపారం బాగా జరగాలన్నా, కూలీలకు పనులు ఉండాలంటే రాజధానిగా అమరావతే ఉండాలన్నారు.

జనసేన పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డికి 151 సీట్లు అచ్చి చక్కగా పాలించమని అంటే కల్తీ మద్యం విక్రయిస్తూ, పేదలకు సంక్షేమ పథకాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. జగన్మోహన్రెడ్డి పాలనలో ప్రతి వర్గం వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మైనార్టీలను సంక్షేమం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి వల్లనే సాధ్యమని అన్నారు. ప్రజలు దేవినేని అవినాష్క తాము ఓట్లు వేయమని స్పష్టంగా చెబుతున్నారన్నారు. డబ్బులతో నాయకులకు, ఓట్లను కొని ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని అవినాష్ ప్రయత్నిస్తున్నాడని అన్నారు. గత 16 సంవత్సరాలుగా పేద ప్రజలకు అందుబాటులో ఉంటున్న గద్దె రామమోహనే ఈ ఎన్నికల్లో ఓటు వేస్తామని ప్రజలు చెబుతు న్నారన్నారు. కేశినేని శివనాథ్ ఎక్కడ ఉన్నా నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గద్దె రామమోహన్, ఎంపీగా కేశినేని శివనాథ్ను అత్యధిక మెజార్టీతో గెలిపించు కోవాల్సిందిగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బొప్పన భవకుమార్, లాడి శంకుతల, పడాల గంగాధర్, జనసేన నాయకులు పల్లి దుర్గాప్రసాద్, గేదల సత్యనారాయణ, బిజెపీ నాయకులు కనకదుర్గ, వడ్డేపల్లి కేశవ, మాతక్కి బ్రహ్మం, పదాల వాసు తదితరులు పాల్గొన్నారు.జనసేన శ్రేణులతో ఆత్మీయ సమావేశం 6వ డివిజన్లో 300 మంది జనసేన శ్రేణులతో డివిజన్ అధ్యక్షులు పల్లెదుర్గాప్రసాద్ (తేజా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో గద్దె రామమోహన్, అమ్మిశెట్టి వాసు, భవకుమార్లు పాల్గొని వారితో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో డివిజన్లో మెజార్టీ పెంచేందుకు ఏ విధంగా ముందుకు సాగాలనే విషయాలపై చర్చించారు.

# ఓటు అడిగే నైతిక అర్హత టిడిపికి లేదు :ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు

నందిగామ, ఏప్రిల్ 28,,మేజర్ న్యూస్: ఎన్నికల ప్రచారలో భాగంగా ఆదివారం నాడు బోదవాడ, జమ్మవరం గ్రామాలలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రతి గడపకు తిరుగుతూ,ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొన్నారు. కంకణాల విజయ,



కోటేరు లక్ష్మి, ఆవుల మాధవి గుమ్మడికాయతో దిష్టి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలోఎమ్మెల్యేగా నా ఐదేళ్ల పదవీకాలంలో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశా, ముఖ్యంగా గత నందిగామను - ప్రస్తుత నందిగామను పోల్చుకుంటే ఎంత అభివృద్ధి జరిగిందో స్పష్టంగా కనబడుతుంది. నందిగామ నియోజకవర్గానికి రైతులకు సంక్షేమ పథకాలు వీర్లపాడు మండలం గతంలో కన్నా మేము అధికారం వచ్చిన తర్వాత అభివృద్ధి ఏమిటో చేసి చూపించాము.నందిగామకు రెవిన్యూ డివిజన్ సాధించాం.. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, వంద పడకల ఆసుపత్రి మంజూరు, రూ.1.30 కోట్లతో శివాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కేంద్రీయ విద్యాలయం మంజూరు, నగర పంచాయతీ నుండి మున్సిపాలిటీగా అప్ గ్రేడేషన్, అనాసాగరం- డివిఆర్ కాలనీలలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేసాము.బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని అత్యాధునికంగా అభివృద్ధి చేశాం,నిరుపేదల సొంతింటి కల సాకారం చేసే విధంగా పట్టణ పరిధిలో 3 లే అవుట్లలో ఇల్లు లేని పేదలకు 2250 మందికి ఉచితంగా ఇళ్ల పట్టాలు అందజేశాం.. నాడు -నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశాం అన్నారు.నాకు ఓటేయండి మీకు మంచి చేస్తాను అని.. గత రాజకీయ పార్టీల నాయకుల మాదిరిగా కాకుండా నేను మీకు మంచి చేశాను, చేస్తూనే ఉంటాను.నేను మీకు మంచి చేశాను అని పూర్తిగా నమ్మితేనే నన్ను ఆశీర్వదించండి అని కోరుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## గడప గడపకు కార్యక్రమంలో జోగి రాజీవ్

తాడిగడప, మేజర్ న్యూస్:ఈ రోజు(28/04)న పట్టణంలోని యనమలకుదురు నందు ఇళ్లను సందర్శిస్తూ " గడప గడపకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ " కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ



వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ ఏమైనా సమస్యలు ఉంటే త్వరలో పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామాత్యులు,ఎనమలూరు నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త జోగి రమేష్ తనయులు కృష్ణా జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు జోగి రాజీవ్.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య**

నందిగామ, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్:టిడిపి జనసేన బిజెపి కూటమి నేతలతో కలిసి 11వ వార్డులో ఎన్డీయే అభ్యర్థి తంగిరాల సౌమ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రతిఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి, తనను పార్లమెంట్ అభ్యర్థి కేసినేని శివనాద్ (చిన్ని) లను గెలిపించాలని కోరారు. ఈ



సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ జగన్ మూడు రాజధానులు అంటూ రాష్ట్ర ప్రజల చేతిలో చిప్పపెట్టి రాజధానే లేకుండా చేశారు.ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక మొండితోక వసూల్ బ్రదర్స్ భౌతికదాడులకు దిగుతున్నారు.పింఛన్ల పంపిణీపై రాజకీయం చేసి కొంతమంది వృద్ధుల ప్రాణాలైనా పోతే ప్రతిపక్షాలపై బురదజల్లాలని జగన్ నాటకం ఆడారు.సచివాలయ సిబ్బందిని పెన్షన్ పంపిణీకి వినియోగించాలి.ఐదేళ్ల పాలనలో జగన్మోహన్రెడ్డి రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయి మయం చేశాడు.అభివృద్ధి, సంక్షేమం వదిలేసి రాష్ట్రాన్ని మద్యం అమ్మకాల్లో ముందుకు తీసుకువెళ్లారు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్ట కార్యక్రమాల్లో పాల్గొన్న సామినేని కుటుంబ సభ్యులు

జగ్గయ్యపేట, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్: పట్టణంలోని శాంతినగర్ నందు వేంచేసి ఉన్న శ్రీ చింతామణి అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం నందు కీర్తి ధ్వజ, వాహన నవగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలలో రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను, సతీమణి విమలాభాను, సోదరి జయశ్రీ పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి చిన్న సచివాలయాల కన్వీనర్ గింజుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలోనే కాదు- దేశ వ్యాప్తంగా సేమ్ వైబ్రేషన్

**-రాష్ట్రంలో ఎన్డీయే కూటమి గెలవబోతుంది**

**-టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**

**-క్యాలిబర్ ఉత్సవ్, అమ్మ పాద టవర్స్ వాసులతో ఆత్మీయ సమావేశం**

**-41వ డివిజన్ లో పర్యటన**

విజయవాడ , మేజర్ న్యూస్: రాష్ట్రంలోనే కాదు, దేశవ్యాప్తంగా ఎన్డీయే వైబ్రేషన్ కనిపిస్తుంది. మూడోసారి మోదీ ప్రధాన మంత్రి కాబోతున్నారు. అలాగే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాబోతున్నారు. ఎన్డీయే కూటమి



గెలుపు ఖాయం అయిపోయింది. అయితే మీరందరూ మే 13వ తేదీ తప్పకుండా ఓటు వేయాలని,ఆ తర్వాతే సమ్మర్ వెకేషన్ పెట్టుకోవాలని..అప్పటి వరకు ఎన్డీయే అభ్యర్థుల గెలుపు కృషి చేయాలని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు. పశ్చిమ నియోజకవర్గం భవానీపురంలోని 41వ



డివిజన్ లో గల క్యాలిబర్ ఉత్సవ్, అమ్మపాద టవర్స్ అపార్ట్మెంట్ వాసులతో ఆదివారం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. మీరు ఓటు వేయటమే కాకుండా మీతోటి ఉద్యోగస్తులు, గుమాస్తాలకు అవగాహన కల్పించి ఎన్డీయే అభ్యర్థులకి ఓటు వేయించేలా చూడాలని కోరారు. పశ్చిమ నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరికి కమలం గుర్తు పై , ఎంపి అభ్యర్థిగా తనకి సైకిల్ గుర్తు పై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభం

అమ్మపాద టవర్స్ సభ్యులు అపార్ట్మెంట్ ముందు భాగంలో జనవాసులకి గత పన్నెండు రోజులు హనుమాన్ ఫ్రెండ్ సర్కిల్ తరుపున మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేస్తున్నారు. ఈ రోజు ఈ కార్యక్రమాన్ని కేశినేని శివనాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్యాలిబర్ ఉత్సవ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.పుల్లయ్య, సెక్రటరీ చరణ్ తేజ, కోశాధికారి రమణ, సభ్యులు సాయిఉత్తమ్, చందు, సాంబశివరావు, మాజీ కార్పొరేటర్ ఖాదర్, అమ్మపాద



టవర్స్ ప్రెసిడెంట్ మోహనరావు, సెక్రటరీ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఏప్రిల్ నెల పింఛన్లు మే 1వ తేదీనే పింఛనుదారుల బ్యాంక్ ఖాతాల్లోనే జమ

ఫోటోరైటప్: 28ఎంటిఎం4

**-బ్యాంక్ ఖాతాలు లేని వారికి వారి ఇంటి వద్దనే పింఛన్ల పంపిణీ**

**-పింఛన్ల కోసం సచివాలయాల వద్దకు పింఛనుదారులు రానవసరం లేదు**

**-జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఏప్రిల్ నెల పింఛన్లు మే 1న వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయడం జరుగుతుందని, బ్యాంక్ ఖాతా లేని వారికి వారి ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని, పింఛన్ల కోసం సచివాలయాల వద్దకు పింఛనుదారులు రానవసరం లేదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ ఆదివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ స్థానిక క్యాంప్ కార్యాలయం (కలెక్టర్ బంగ్లా) నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వృద్ధాప్య, వితంతు, వికలాంగ తదితర 16 రకాల పింఛనుదారులు జిల్లాలో మొత్తం 2,43,400 లక్షల మందికి 71.75 కోట్ల రూపాయలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో పింఛన్దారులలో 75% మందికి బ్యాంకు ఖాతాలు ఉన్నాయని, వారికి



పింఛన్లు మే ఒకటో తేదీనే వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయడం జరుగుతుందన్నారు. బ్యాంక్ ఖాతాలు లేని వారితోపాటు ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, దివ్యాంగులు, బెడ్ రీడెన్ వారికి వారి ఇళ్ల వద్దనే మే 1 నుండి 5 తేదీ వరకు సచివాలయ ఉద్యోగుల ద్వారా పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కావున పింఛన్దారులు ఎవ్వరూ పింఛన్ల కోసం సచివాలయాల వద్దకు రానవసరం లేదని కలెక్టర్ తెలిపారు. డి ఆర్ డి ఎ పిడి పి ఎస్ ఆర్ ప్రసాద్, డిపిఓ నాగేశ్వర నాయక్, జడ్పీ సీఈవో ఆనంద్ కుమార్, ఎల్ డి ఎం జయవర్ధన్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

**ఒక అవకాశం ఇవ్వండి నాది మచిలీపట్నం అని గర్వంగా చెప్పుకునే విధంగా**

## బందరు రూపురేఖలను మారుస్తాం

**– కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నం 4 డివిజన్ మరియు 5 డివిజన్లో జోరుగా జరుగుతున్న తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థుల



ప్రచారం. తెదేపా జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర, పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి తనయుడు వల్లభనేని అనుదీప్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. వారికి మద్దతుగా ముందుకు నడిపిస్తున్న తెదేపా కృష్ణాజిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ, బిజెపి ఇంచార్జ్ పంతం గజేంద్ర, కొనకళ్ల బుల్లయ్య. ఈ సందార్భంగా కొల్లు రవీంద్రా మాట్లాడుతూ గతంలో సర్కారు తోటలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం వాటర్ ట్యాంక్ నిర్మాణం చేసింది తెలుగుదేశం ప్రభుత్వం అని అన్నారు. నాకు పదవుల మీద కాంక్ష లేదు. కేవలం బందరు అభివృద్ధే నా ఆకాంక్ష. మచిలీపట్నంలో ప్రతి ఒక్కరూ గర్వంగా తలెత్తుకునే విధంగా తయారవ్వాలనేది నా కోరిక అన్నారు.



## ట్రాఫిక్ పోలీసులకు మైత్రి చలువ కిట్స్ పంపిణీ

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : భగభగలాడే భానుడి ప్రతాపాన్ని భరిస్తూ మండు టెండలో కూడా రోడ్డుపై నిలబడి ప్రజారవాణా వ్యవస్థను క్రమబద్ధీకరిస్తూ అనునిత్యం రోడ్డుపై అలసిపోతున్న ట్రాఫిక్ పోలీసు వారికి మైత్రి ఫౌండేషన్ ద్వారా చలువ కళ్ళద్దాలు, మాస్క్ లు, బాదంపాలు, వాటర్ బాటిల్, స్వీట్స్



మొదలైన వస్తువులతో కూడిన కిట్స్ ను అందించారు. బందరు ట్రాఫిక్ ఇంచార్జి డిఎస్పీ రమేష్ బాబు చేతుల మీదుగా జరిగిన ఈ కార్యక్రమానికి దాతలుగా మైత్రి ఫౌండేషన్ సభ్యులు రిలాక్స్ ప్రసాద్ మరియు పట్టాభి స్వీట్స్ అధినేత శ్రీకాంత్ సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా మైత్రి ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు గురించి డిఎస్పీ మరియు ట్రాఫిక్ సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా తమకు వేసవి కిట్స్ అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు వేణుకుమార్, కార్యదర్శి రాధాకృష్ణ, సభ్యులు రిలాక్స్ ప్రసాద్, వక్కంటి రమాదేవి, తేజ,రహీమ్ మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చూసి ఓటెయ్యండి: సామినేని

జగ్గయ్యపేట, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ : నియోజకవర్గ వ్యాప్తంగా చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను కోరారు. పట్టణంలోని, 8వ వార్డు తొర్రగుంటపాలెం నందు వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి సామినేని ఉదయభాను, వారి తనయులు యువ నాయ కులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు ఎన్నికల ప్రచా రాన్ని నిర్వహించారు.



ఇంటింటికి వెళ్తూ రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను, అలాగే ఎంపీ అభ్యర్థిగా కేశినేని నాని ని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి మరొకసారి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం లో అభివృద్ధికి నోచుకోని తొర్రగుంటపాలెం నేడు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. తొర్రగుంటపాలెంలో అంతర్గత సిసి రోడ్లు, వీధిలైట్లు, డ్రైన్లు, ఎంతో విలువైన ఇంటి స్థలాలు అందివ్వడం వంటి తదితర మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పథంలో నడిపించామన్నారు. రానున్న ఎన్నికల్లో మరొకసారి అవకాశం ఇస్తే జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రగుంటపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో ప్రజలు బుద్ధి చెప్పాలి

మచిలీపట్నం, మేజర్ న్యూస్:మహనీయుడు స్వర్గీయ భోగరాజు పట్టాభిలి లిసీతారామయ్య పేరిటలిస్మారక భవనం నిర్మించి వారి సేవలను భావితరాలకు తెలియజేస్తూ, ఆ మహనీయుని పేరు మీద ప్రజలకు జీవనోపాధి కల్పించే ఎన్ డి ఏ కూటమి అభ్యర్థులు అయిన మచిలీపట్నం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలసౌరి, మచిలీపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కొల్లు రవీంద్ర లకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరుతున్న టిడిపి, బిజెపి నాయకులు....

మహనీయుడు, స్వాతంత్ర సమరయోధుడు చేసిన సేవలను తెలియజేస్తూ, ప్రజలకు ఉపాధి కల్పించేందుకు నిర్మించే స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరిట స్మారక భవనానికి అడ్డు తగిలే వైసిపి పాలకులకు వచ్చే ఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో ప్రజలు బుద్ధి చెప్పాలి.

లిస్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంక్ వ్యవస్థాపకుడు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య సేవలను తెలియజేసే విధంగా స్మారక భవనానికి అడ్డు తగిలే వైసిపి పాలకులకు వచ్చే ఎన్నికలలో పుట్ట గతులు ఉండవు.....

లిస్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకుడు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి మచిలీపట్నంలో వైసీపీ పాలకులు చేసిన అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తూ ఆదివారం కోనేరు సెంటర్ నుండి చలరస్తా సెంటర్ వరకు గల వ్యాపార షాపులలో కరపత్రాలను పంపిణీ చేసి, స్వాతంత్ర సమరయోధుడు పేరిట నిర్మించే స్మారక భవనానికి అడ్డు తగులుతున్న వైసిపి పాలకులకు వచ్చే ఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని ప్రజల ను కోరుతున్న తెలుగుదేశం పార్టీ నాయకుడు, పి. వి. ఫణి కుమారు, బిజెపి నాయకుడు, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి తదితరులు...లి

లిఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి పి. వి. ఫణి కుమార్, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి లు మీడియాతో మాట్లాడుతూ...స్వతంత్ర ఉద్యమంలో ఎంతో కీలకపాత్ర పోషించి, మచిలీపట్నం కేంద్రంగా ఆంధ్ర బ్యాంకు స్థాపించి కుల మతాలకు అతీతంగా ఎంతో మంది ప్రజలకు జీవనోపాధి కల్పించిన మహనీయుడు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య లాంటి మహనీయుని సేవలను విస్మరిస్తూ, ఆ మహనీయుని



పేరు మీద నిర్మించే స్మారక భవనానికి అడ్డు తగులుతూ పట్టాభి సీతారామయ్య ఆత్మ కు శాంతి లేకుండా చేసే వైసిపి పాలకులకు వచ్చే ఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో ప్రజలు బుద్ధి చెప్పాలి అన్నారు.దురదృష్టవశాత్తు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య మచిలీపట్నం కేంద్రంగా స్థాపించిన ఆంధ్ర బ్యాంక్ యూనియన్ బ్యాంకులో విలీనం అయిన సందర్భంగా మన ఎంపీ వల్లభనేని బాలసౌరి చొరవతో సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్థలం కేటాయించి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆ మహనీయుని పేరు మీద పట్టాభి స్మారక భవనం ఏర్పాటు చేయమని పట్టాభి అభిమానులు, ప్రజలు కోరగా మచిలీపట్నంలో వైసీపీ ఎమ్మెల్యే పేర్ని నాని, మచిలీపట్నం నగరపాలక సంస్థలోని అధికార పాలకులు ఎంత అన్యాయం చేశా రో ప్రజలందరికీ తెలుసునని, ఆ మహనీయుని ఆత్మ శాంతించాలంటే మచిలీపట్నంలో పట్టాభి స్మారక భవనం నిర్మించాలని, ఆ భవన నిర్మాణం చేసి ప్రజలకు ఆ భవనం ద్వారా విశేష సేవలు అందించాలంటే ఎన్ డి ఏ కూటమి అభ్యర్థులను వచ్చే ఎన్నికలలో గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అన్నారు.దేశానికి సేవలు చేసిన స్వతంత్ర సమరయోధుడి పోరాటం, స్ఫూర్తి మన భావితరాలకు తెలియజేయాల్సిన పాలకులే మనకు అడ్డు తగిలితే మన బాధలు ఇంకా ఎవరికి చెప్పుకోవాలో ప్రజలు ఒక్కసారి ఆలోచన చేయాలి అన్నారు.ప్రజలందరూ వచ్చే ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులైన మచిలీపట్నం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి, వల్లభనేని బాలశౌరి, మచిలీపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కొల్లు రవీంద్ర లను మనం గెలిపించుకుంటే పట్టాభి సీతారామయ్య పేరుమీద స్మారక భవనం ఏర్పాటుచేసి భావితరాలకు ఆ మహనీయుని సేవలను తెలియజేస్తూ, ఆ భవనం ద్వారా యువతకు వివిధ రకాల శిక్షణలు ఇప్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం, మహిళలను ప్రోత్సహించే విధంగా చేతి వృత్తి పనులు నేర్పించి వారికి ఆర్థికంగా భరోసా కల్పించడం లాంటి కార్యక్రమాలు వల్లభనేని బాలసౌరి, కొల్లు రవీంద్ర ల వల్లనే సాధ్యం అని వచ్చే ఎన్నికలలో ఎన్డీఏ కూటమి మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి ఎన్నికల గుర్తు గ్లాస్ కు, మచిలీపట్నం నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి కొల్లు రవీంద్ర గుర్తు సైకిల్ కు ఓటు వేసి వారి ఇరువురిని గెలిపించి మచిలీపట్నంలో పట్టాభి సీతారామయ్య జ్ఞాపకార్థం నిర్మించే స్మారక భవనాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజలందరూ కృషి చెయ్యాలని ప్రజలకు వివరిస్తూ, వైసీపీ పాలకులు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి చేసిన అడ్డంకులను తెలియజేసే విధంగా కరపత్రాలను పంపిణీ చేయడం జరుగుతోందిఅన్నారు. ఈ కార్యక్రమంలో సూరిశెట్టి హరికృష్ణ, మహదేవ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా హుషారుగా మొండితోక ఎన్నికల ప్రచారం

కంచికచర్ల ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ వైయస్సార్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలన్నీ ఇంకా మెరుగైన దిశలో



అమలుపరుస్తామని నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం స్థానిక వసంత కాలనీలో మంచి ఆయన ప్రచారాన్ని కొనసాగించారు ఈ సందర్భంగా మొండితోక మాట్లాడుతూ జగన్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారానికి కొనసాగించారు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరోసారి అవకాశం ఇవ్వాల్సిందిగా ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 4వడివిజన్,శ్రీనగర్కాలనీ లో ప్రచారం

తూర్పు ఏప్రిల్ 28 మేజర్ న్యూస్- ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా తూర్పు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ కుటుంబ సభ్యులు నియోజకవర్గ పరిధిలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్,శ్రీనగర్ కాలనీ ప్రాంతాలలో దేవినేని క్రాంతి గారు మరియు కేశినేని హైమ గారు,9వ డివిజన్,రాఘవేంద్ర నగర్ ప్రాంతాలలో దేవినేని సుధీర గారు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు తిరిగి ఎన్నికల ప్రచారం చేసుకొంటూ ఫ్యాన్ గుర్తుకు రెండ్లు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కో అప్షన్ సభ్యులు ముసునూరు సుబ్బారావు,4వ డివిజన్ ఇంచార్జ్ గల్లా రవి,9వ డివిజన్ ఇంచార్జ్ వల్లూరు ఈశ్వర ప్రసాద్ మరియు డివిజన్ అధ్యక్షులు,వైసీపీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెత్తపై పన్ను వేసిన చెత్త ప్రభుత్వమిది : కేశినేని శ్రీదేవి

**-49 డివిజన్ లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం**

**-కేశినేని శివనాథ్ సోదరి కేశినేని శ్రీదేవి విస్తృత ప్రచారం**

విజయవాడ, మేజర్ న్యూస్ : చరిత్రలో ప్రభుత్వం వ్యవహరించని రీతిలో జగన్ ప్రభుత్వం ప్రవర్తించింది. చెత్త పై పన్ను విధించి చెత్త ముఖ్యమంత్రిగా పేరు సంపాదించుకున్నాడు జగన్. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని మాయ మాటలు చెప్పి రాష్ట్రంలో గంజాయి అమ్మకాలను అభివృద్ధి చేసిన దుర్మార్గ



ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని కేశినేని శ్రీదేవి అన్నారు. టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) సోదరి కేశినేని శ్రీదేవి ఎన్డీయే అభ్యర్థులైన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్, బిజెపి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి విజయాన్ని కాంక్షిస్తూ పశ్చిమనియోజకవర్గం 49వ డివిజన్ చిట్టినగర్ ప్రాంతం లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ఎన్నికల ప్రచారం చిట్టి నగర్ పెట్రోల్ బంక్ నుండి, టైలర్ పేట, బంక కామరాజ్ స్ట్రీట్, పరశు రామయ్య స్ట్రీట్,పీరల్ కనకయ్య స్ట్రీట్ లో సాగింది. కేశినేని శ్రీదేవి ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల కర పత్రాలు పంపిణీ చేశారు. రోడ్లపై తోపుడు బండ్లపై వ్యాపారం చేసుకునే వారితో మాట్లాడి చంద్రబాబు అధికారంలో వస్తే మహిళలకు అందించబోయే పథకాలు వివరించారు. అన్న క్యాంటీన్లు రద్దు



చేసి పేదవాడి కడుపుకొట్టిన శాడిస్ట్ జగన్ అని తెలియజేశారు. చంద్రబాబు అధికారంలో వస్తే పేద ప్రజలకు ఉపాధి దొరుకుతుందన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థులైన ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ కి సైకిల్ గుర్తు పై, ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరికి కమలం గుర్తు పై, ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, జిల్లా మహిళ సంఘం అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, డివిజన్ ప్రెసిడెంట్ బదుగు వెంకన్న ,యూనిటీ ఇన్చార్జ్ లంక శ్రీనివాసరావు , యూనిటీ ఇంచార్జ్ బేవర సురేష్ ,బీసీ సెల్ మాజీ డైరెక్టర్ ఊరివిటి నాగమోహన్, బూతు కన్వీనర్ కొమ్మాజీ , కామాక్షి ,అల్లాబాలాజీ గారు,పచ్చగుల్లా సాంబ శివరావు తో పాటు బిజెపి, జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రేమ- క్షమాగుణం నేర్చుకోవాలి

విజయవాడ,మేజర్ న్యూస్ : ఏసు క్రీస్తు చూపిన మార్గంలో నడుస్తూ త్యాగనిరతితో సమాజానికి మేలు చేయాలి. ఆయన ప్రబోధాలను స్ఫూర్తిగా తీసుకొని మనందరం ముందుకు సాగాలి. ప్రేమ, క్షమాగుణం, సేవా గుణం అలవర్చుకోవాలని కేశినేని జానకి లక్ష్మీ అన్నారు. సెంట్రల్ నియోజకవర్గం లోని కండ్రిక, వుడా కాలనీ, లూనా సెంటర్, శాంతినగర్, పైపుల రోడ్ ప్రాంతాల్లోని చర్చ్ లను కేశినేని జానకి లక్ష్మీ, బొండా సుజాత తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజల క్షేమం కోసం కేశినేని జానకి లక్ష్మీ , బొండా సుజాత ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ తెలుగు మహిళ సంఘం అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ , తెలుగుదేశం మహిళ నాయకులు భాగ్యలక్ష్మీ, లబ్బా దుర్గ, పర్వీన్, టిడిపి నాయకులు సోమేశ్వరరావు పాల్గొన్నారు.



# అలు పెరగని సేవే నా లక్ష్యం..నిరంతర అభివృద్ధే నా సంకల్పం..

**-గడిచిన ఐదు సంవత్సరాల లో రూ.674 కోట్ల తో అభివృద్ధి పనులు**

**-ఏళ్ల తరబడి ఆ పరిశృతంగా ఉన్న భ్రమరాంబ పురం ఇళ్ల పట్టాల సమస్య పరిష్కారం**

**-దేవినేని అవినాష్**

కృష్ణలంక, మేజర్ న్యూస్:ప్రజా సంక్షేమ నికి కట్టుబడి ,సేవే లక్ష్యంగా రాజాకీయల లోకి రావటం జరిగిందనీ విజయవాడ తూర్పు నియోజక వర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ స్పష్టం చేశారు.



ఆదివారం కృష్ణలంక 22 వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అవినాష్ ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేస్తు ఓటర్లను ఫ్యాన్ గుర్తు పై తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీ గెలిపించాలని అవినాష్ కోరారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జహితం తన అభిమతం అని... నిరంతరం అభివృద్దే తమ ధ్యేయమని ఆయన



అన్నారు.విజయవాడ తూర్పు నియోజక వర్గం లో ఇప్పటికే దాదాపు రూ .2 వేల కోట్ల తో సంక్షేమం, అభివృద్ధి,పనులు చేపట్టి పూర్తిగా చేయటం జరిగిందనీ అవినాష్ వివరించారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ కార్పొరేటర్లు వైసిపి నేతలు మరియు అభిమానులు జగన్ ప్రభుత్వం అందించే ప్రతీ పథకం అందింది అని ప్రతి కుటుంబం చెబుతోందినీ వారు తమ హర్షం వ్యక్తం చేశారు.భ్రమరాంబపురం ప్రాంత వాసులకు 70 సంవత్సరాల ఇళ్ళ పట్టాల సమస్య తీరిచిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి దక్కిందన్నారు.టీడీపీ హయాంలో మోసపూరిత. హామీలతో కాలం గడిపి నేడు జగన్ ప్రభుత్వం పై అసత్య ప్రచారానికి తెర లేపారు.జగన్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి సంక్షేమం టిడిపి హయం లో ఏందుకు చేయలేక పోయారో చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు.నియోజక వర్గ అభివృద్ధి స్థానిక టిడిపి ఎమ్మెల్యే గాలికి వదిలేసారు. సంక్షేమం, అభివృధి అనే వాక్యాలకు టిడిపి డిక్షనరీ లో వుండవు అన్నారు.రజకలకు ధోబికాన ఏర్పాటు చేసి వారి సమస్య తీర్చింది జగన్ ప్రభుత్వమే,వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ తో ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించాం ,టీడీపీ నాయకులను ప్రజలు ఛీ కొడుతున్నారనీ జగన్ ఏర్పాటు చేసిన అన్నీ వ్యవస్థలను విమర్శించి నేడు అవే వ్యవస్థలను ఏర్పాటు చేస్తామనటం హాస్యాస్పదం ఉంది అన్నారు.తూర్పు నియోజకవర్గంలో



వైయస్సార్సీపీకి ఒక్క అవకాశం ఇచ్చి తనకు మద్దతు తెలపాలని దేవినేని అవినాష్ కోరారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## టింబర్ డిపోలో అగ్ని ప్రమాదం 50 లక్షల ఆస్తి నష్టం

**-మంటలు ఆర్పుతున్న నాలుగు ఫైర్ ఇంజన్లు**

**-ఇంకా అదుపులోకి రాని మంటలు**

కంచికచర్ల ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ మండల కేంద్రమైన కంచికచర్ల%జ% విద్యుత్ సబ్ స్టేషన్ ప్రక్కన, విజయవాడ రహదారిపై ఉన్న టింబర్ డిపో అగ్నికి ఆహుతై 50 లక్షల మేర నష్టం వాటిల్లింది. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటన్నర ప్రాంతంలో విద్యుత్ సబ్ స్టేషన్ లో నిప్పు రవ్వలు రాలిపడి అక్కడి గడ్డి, చెత్తకు మంటలు అంటుకున్నాయి. గమనించిన విద్యుత్ సబ్ స్టేషన్ సిబ్బంది వాళ్ల వరకు మంటలు ఆర్పుకోగలిగారు. ప్రక్కనే ఉన్న గడ్డి, చెత్త, కంప చెట్లకు మంటలు అంటుకొని, వ్యాపించి సమీపంలోని టింబర్



డిపోకు మంటలు అంటుకున్నాయి. గమనించిన విద్యుత్తు సబ్ స్టేషన్ సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అయితే ఆ సమయంలో అగ్నిమాపక యంత్రం తోటరావులపాడు మంటలు ఆర్పేందుకు వెళ్లడంతో, ఫైర్ ఆఫీసర్ తలసిల శ్రీనివాసరావు విజయవాడ ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. విజయవాడ నుండి అగ్నిమాపక యంత్రం రావడం ఆలస్యం కావడంతో టింబర్ డిపోలో మంటలు వ్యాపించి, టింబర్ డిపోను చుట్టుముట్టాయి. ప్రస్తుతం కంచికచర్ల, జగ్గయ్యపేట, విజయవాడకు చెందిన రెండు, మొత్తం నాలుగు ఫైర్ ఇంజన్లు, ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. సాయంత్రం 6 గంటల వరకు కూడా ఇంకా మంటలు అదుపులోకి రాలేదు. టింబర్ డిపో లోని విలువైన చెక్కలు, కలప ఎక్కువ భాగం అగ్నికి బస్మీపటలం అయ్యాయి. కంచికచర్ల సజ్జనపు బసవాచారికి చెందిన టింబర్ డిపోలో అగ్ని ప్రమాదం కారణంగా సుమారు 50 లక్షలు మేర ఆస్తి నష్టం వాటిలినట్లు ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు తెలిపారు. మంటలు పూర్తి అదుపులోకి తెచ్చేందుకు రాత్రి 11 గంటల వరకు పట్టొచ్చని ఫైర్ ఆఫీసర్ తెలిపారు.

## చేయగలిగిందే చెబుతున్నాం-వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల

కృత్తివెన్ను ఏప్రిల్ 28 మేజర్ న్యూస్. ప్రజలకు చేయగలిగినంత మంచి చేసేందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని పెడన నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చిన్న గొల్లపాలెం ఎటిపవర్ నుంచి మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల వారికి సంక్షేమం అందించే దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మేనిఫెస్టోను రూపొందించారన్నారు. 2014 ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలు కలిసి ఇచ్చిన హామీలను నేరవేర్చలేక చేతులెత్తేశారన్నారు.జగనన్న మాట ఇస్తే మడమ తిప్పని నాయకుడుని కొనియాడారు. ప్రతి ఇంటికి మేలు జరిగితేనే ఓటు వేయమని అడుగుతున్నారు అంటే జగనన్న ప్రజలకు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలవల్లే ఇంత ధైర్యంగా ప్రజల మధ్యకు వెళుతున్నామని వివరించారు. ఎన్నికల ప్రచారంలో భారీ బైక్ ర్యాలీతో పాటు అశేష జన ఆదరణ లభించడం తో వైసిపి నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం ఎనిమిది పంచాయతీలు ప్రచారం జరగాల్సి ఉండగా కేవలం మూడు పంచాయతీలు మాత్రమే ఎన్నికల ప్రచారం పూర్తయింది. అడుగడుగునా జననిరాజనాలు మధ్య ఎన్నికల ప్రచారం అట్టహాసంగా మేళతాళాలతో డబ్బు నృత్యలతో టపాసుల మోతలతో మార్మోగిపోయింది. తొలిత గుడి దిబ్బలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్, జడ్పిటిసి మైల రత్నకుమారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పిన్నెంటి మహేష్, వైసీపీ మండల కన్వీనర్ వైదాని వెంకటరాజు, సచివాలయాల కన్వీనర్ కొక్కిలిగడ్డ బాపూజీ, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ జెల్లా భూపతి, చిన్న గొల్లపాలెం సర్పంచ్ పెనుమాల సునీల్, పల్లిపాలెం సర్పంచ్ కొల్లాటి రాజు, పడతడిక సర్పంచ్ మందపాటి ప్రదీప్, లక్ష్మీపురం సర్పంచ్ పులగం సుబ్రహ్మణ్యం, మైలా వీర్రాజు,రాజు, రమేష్, కొప్పాడి సురేష్, పులగం




నాయుడు,తిరుమని ఏడుకొండలు, పెదసింగు దావీదు,ఈదా జాన్ కిషోర్, పాలపర్తి జాన్ రత్నం, ముండ్రు నవీన్, భాస్కరరావు, కూనసాని లక్ష్మోజీ, పట్టపు నాగేశ్వరరావు, విశ్వేశ్వరరావు,చందయ్య, జన్యువులు ఝాన్సీ, కూనసాని శ్రీనివాసరావు పులగం రాము, శ్రీనివాసరావు, నర్సింహారావు,సాయి,,వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పాతూరి వెంకట్రావు చిత్ర పటానికి నివాళలర్పించిన యార్లగడ్డ

హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ : తిప్పనగుంట సొసైటీ చైర్మన్ గా పనిచేసి తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్న పాతూరి వెంకట్రావ్ మరణం తీరని లోటని కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్, గన్నవరం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. బాపులపాడు మండలం తిప్పనగుంట గ్రామంలో ఆదివారం కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, అభిమానుల కోసం పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యార్లగడ్డ పాతూరి వెంకట్రావ్ చిత్ర పటానికి పూలు చల్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతూరి వెంకట్రావ్ తను నమ్మిన వారికి ప్రాణం ఇచ్చే వ్యక్తీ అని అన్నారు. కుటుంబ సభ్యులు భార్య పాతూరి విజయ కుమారి, కుమార్తెలు, అల్లుళ్లు చిలుకూరి శశికళ, రవి శేఖర్, జరుగుల నళిని, భాను ల వద్ద తన సానుభూతి వ్యక్తం చేశారు. ముందుగా హనుమాన్ జంక్షన్ జర్నలిస్టులు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన పాతూరి వెంకట్రావ్ చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు. జర్నలిస్టులకు మిత్రుడైన పాతూరి వెంకట్రావ్ మరణం కలసివేసిందని హనుమాన్ జంక్షన్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు అన్నారు. గ్రామాభివృద్ధి కోసం పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి పాతూరి వెంకట్రావ్ అని అన్నారు.



## వ్యవసాయం జూదం అనుకునే రోజుల నుంచి...

# పంటలంటే పండుగ అనే రోజులు వచ్చాయి !

### వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి ( కిట్టు )

మచిలీపట్నం మేజర్ న్యూస్ : వ్యవసాయం అంటే జూదం అనుకునే రోజుల నుంచి పంటలంటే పండుగ అనే రోజులు వచ్చాయిని, వ్యవసాయం దండుగ అనేవారి దుర్మార్గ పాలన నుంచి, అన్నదాతను ఆత్మీయంగా ఆదరించే మనసున్న నాయకుడు ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ అయిదేళ్ల పాలనలో రైతన్నకు ఆయన తోడయ్యాడని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం



ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మచిలీపట్నం మండల పరిధిలోని చిన్నాపురం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఐదేళ్ల పాలనలో జగనన్న ప్రభుత్వం అందించిన అభివృద్ధి ఫలాలు గూర్చి అందరికి తెలియచేస్తూ, ' గడప గడపకు మన సంక్షేమం ' గూర్చి స్థానిక ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. సుల్తాన్ నగరం ప్రజలు పేర్ని కృష్ణమూర్తి ఆప్యాయంగా ఆదరించి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పేర్ని కృష్ణమూర్తి స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, గడచిన ఐదేళ్లలో జగనన్న ప్రభుత్వం విత్తనం నుంచి పంట విక్రయం వరకు అన్ని విధాలుగా రైతాంగానికి మేలు చేసిందన్నారు. ప్రతి పథకాన్ని పేద రైతు కుటుంబాలకు అందుబాటులోకి తెచ్చి సంక్షేమ ఫలాలు అందాయన్నారు. ఇచ్చిన హామీ కన్నా మిన్నగా వైఎస్సార్ రైతుభరోసా ద్వారా ఏటా రూ.12,500 బదులు రూ.13,500 చొప్పున ఐదేళ్లల్లో ప్రతి రైతు కుటుంబానికి రూ.67,500 చొప్పున వారి ఖాతాలో జమ చేసి లబ్ది చేకూర్చింది జగన్నానా ప్రభుత్వమే అని అన్నారు. ప్రతి రైతన్నకు పెట్టుబడి సాయంగా డబ్బులు ఇవ్వడమే కాకుండా సున్నా వడ్డీని వర్తింపచేస్తూ రూ.లక్ష వరకు పంట రుణాలు అందిస్తున్న కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపట్టిందన్నారు . గత టీడీపీ ప్రభుత్వ హయాలో రైతులకు సంబంధించి బాబు ఎగ్గొట్టిన బ్యాంకు రుణాలను కూడా వైఎస్సార్సీపీ ప్రభుత్వమే చెల్లించిందన్నారు. గ్రామస్థాయిలో ఆర్బీకే వ్యవస్థను తీసుకొచ్చి రైతులకు సేవలు అందుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వంలో కనీస మద్దతు ధర కన్నా తక్కువగా పుట్టి రూ.12,800 చొప్పున ధాన్యాన్ని విక్రయిస్తే, వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాక అధిక ధరలకు విక్రయించుకునేలా చర్యలు ప్రభుత్వం తీసుకొందన్నారు. రైతే రాజన్న అనే రాజన్న మాటను జగనన్న మరోసారి రుజువు చేస్తున్నాడన్నారు. వ్యవసాయం దండగకాదు పండగ అనేలా రైతుకు లాభసాటిగా మారేలా తోడ్పాటు అందిస్తున్నారు. ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు రైతన్నల నేస్తాలుగా మారేయన్నారు. ఏ పంటకు మార్కెట్ ఉంది ? భూసార పరీక్షలో నేలకు సత్తువ ఎంతుంది ?, వాతావరణం ఎలా ఉండబోతోంది అనేది ఇక్కడ తెలిసి పోతుందని . నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఇక్కడే దొరుకుతాయ ఈ పంటలో నమోదు చేసుకున్న రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు తమ పంటలు ఆర్ బి కె లో అమ్ముకోవచ్చుని, దళారీల బారిన పడి నష్టపోకుండా రైతుల నుంచే నేరుగా పంట కొనుగోళ్లను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెంచి లక్షలాది మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వం సేకరించిందన్నారు. మునుముందు అన్ని పంట ఉత్పత్తులనూ కొనేందుకు



రైతుభరోసా కేంద్రాలు కేంద్రబిందువు కానున్నదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి ( కిట్టు ) తెలిపారు ఈ ప్రచార కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్ లు, పలు డివిజన్ల కార్పొరేటర్లు , వార్డు ఇంచార్జిలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు మంచి జరిగేలా వైసీపీ మేనిఫెస్టో -ఎమ్మెల్యే కొడాలి నాని

**- విద్యా, వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టాం**
**- చంద్రబాబు, కూటమి నేతలవి విశ్వాసనీయత లేని మాయమాటలే..**
**- గుడ్లవల్లేరు మండలంలో 32 రోజు ఎమ్మెల్యే నాని ఎన్నికల ప్రచారం.**

గుడివాడ, మేజర్ న్యూస్: అన్ని వర్గాలకు మంచి జరిగేలా వైసీపీ మేనిఫెస్టో రూపొందించడం జరిగిందని ఎమ్మెల్యే కొడాలి నాని పేర్కొన్నారు. గుడ్లవల్లేరు మండలంలోని ఉలవపూడి, వేమవరం, నాగవరం గ్రామాల్లో ఎమ్మెల్యే నాని 32 రోజు ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందు చూపుతోనే విద్యా, వైద్యం,



వ్యవసాయంపై సీఎం జగన్ ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులకు నాడు నేడు కింద పాఠశాలలను



అభివృద్ధి చేయడమే కాకుండా ఇంగ్లీష్ మీడియం విద్యా బోధనను తీసుకువచ్చారన్నారు. వైద్య శాలలను అభివృద్ధి చేసి ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని తేవడం ద్వారా పేదలకు ఇంటికే వైద్యసేవలు అందుతున్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు లబ్ది కల్పించారన్నారు. వీటితోపాటు జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమంతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. చంద్రబాబు, కూటమి నేతలవి విశ్వాసనీయత లేని మాయమాటలని, 2014లోనూ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కూటమి కట్టి ఇచ్చిన హామీలను కూడా అమలు చేయకుండా ఏవిధంగా మోసం చేసాయో ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. పేద వర్గాల ఆత్మ గౌరవాన్ని పెంపొందించేలా పథకాలు మనపార్టీ పథకాలు ఉన్నాయన్నారు. లంచాలు, వివక్ష లేకుండా డీబీటీ ద్వారా నగదు జమ చేశామని కొడాలి నాని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు రుణమాఫీ చేస్తానని చెప్పి మోసం చేశారని ఆయన గుర్తు చేశారు. చంద్రబాబు మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు.. ఇచ్చిన ప్రతి మాటలను సీఎం జగన్ నిలబెట్టుకున్నారు. సీఎం జగన్ మేనిఫెస్టోలో పెట్టని అంశాలు కూడా అమలు చేశారని కొడాలి గుర్తుచేశారు. ఈ ప్రచారంలో గుడివాడ నియోజకవర్గ పరిధిలో గుడివాడ టౌన్, రూరల్, గుడ్లవల్లేరు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.



# బిజెపి మతతత్వ పార్టీల ట్రాప్ లో పడొద్దు

**-క్రైస్తవులకు అండగా ఉంటాం**
**-వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ షేక్ అసిఫ్**

విజయవాడ పశ్చిమం, మేజర్ న్యూస్: నియోజకవర్గ క్రైస్తవుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తానని



పశ్చిమ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 49వ డివిజన్లో ఫ్రెజర్ పేట తెలుగు బాప్టిస్ట్ చర్చును ఆదివారం సందర్శించారు. పాస్టర్ మేక్సిన్ హ్యాండ్ సూ స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం సుభిక్షంగా ఉండాలని రాబోవు ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి, ఆసిఫ్ భారీ మెజార్టీతో గెలవాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు .నియోజకవర్గ క్రైస్తవలందరూ తమకు అండగా ఉండి భారీ మెజారిటీతో గెలిచే విధంగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బోదాల శీను, తంగిరాల కృప, గౌడ్ పేరు సుధీర్, జార్జ్, ప్రమీల, విజయలక్ష్మి, మార్క్, రుద్రపాటి స్రవంతి, నవీన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పట్టణ పురవీధులు పోలీసుల కవాతు

నందిగామ, జనవరి 28, మేజర్ న్యూస్:రానున్న లోక్సభ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు అభద్రతకు గురికాకుండా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవటానికి వారిలో భరోసా కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర



డిజిపి మరియు విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ ఎన్టీఆర్ జిల్లా రూరల్ డిసిపి పర్యవేక్షణలో నందిగామ ఏసిపి డాక్టర్ రవి కిరణ్ మరియు సీఐ హనీష్ ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. నందిగామ పట్టణంలో రానున్న లోక్సభ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు అభద్రతకు గురికాకుండా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవటానికి వారిలో భరోసా కల్పించడానికి పట్టణంలో పోలీస్ కవాతు నిర్వహించినట్లు సీఐ హనీష్ పేర్కొన్నారు. కేంద్ర బలగాలతో కలిసి స్థానిక పోలీసులు ఆదివారం నందిగామ సాయంత్రం పట్టణ పురవీధుల్లో కవాతును నిర్వహించారు. కవాతు పట్టణంలోని ప్రధాన కూడళ్ల ద్వారా ఈ కవాతు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడైనా సమస్యాత్మక ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే పోలీసు ఉన్నతాధికారులకు 112 కాల్ చేసి మాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగామ పట్టణ సీఐ హనీష్, మరియు ఎస్సై పండు దొర, ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ సుందర్ నందిగామ పట్టణ పోలీస్ బలగాలుపాల్గొన్నారు.

# నేటి నుండి గ్రంథాలయ వేసవి శిక్షణ శిబిరాలు

మైలవరం,మేజర్న్యూస్,28ఏప్రిల్ 2024. మైలవరం గ్రామంలోని గ్రంథాలయం నందు నేటి నుండి (సోమవారం) జూన్ ఏడో తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరాలు జరుగుతున్నట్లు వాటిని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి తెలిపారు. రోజు ఉదయం 8 గంటల నుంచి 12:00 వరకు పిల్లలకు పుస్తకాలు చదివించటం, డ్రాయింగ్ వేయించడం, కథలు చెప్పించటం, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర అంశాలపై శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాన్ని మైలవరం పట్టణంలోని బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నగరాలు అభ్యున్నతికి బాటలు వేసింది జగనే : షేక్ ఆసిఫ్

**-14 ఏళ్ల టీడీపీ పాలనలో నగరాలకు ఘోరంగా అవమానం**

**-నగరాల సామాజిక వర్గాన్ని బీసీలు చేసింది వైఎస్**

**-అన్ని జిల్లాలకు వర్తింపజేసింది జగన్**

**-మేయర్‌గా, దుర్గగుడి ఛైర్మన్‌గా అవకాశం**

విజయవాడ పశ్చిమం, మేజర్ న్యూస్ : నగరాలు సామాజిక వర్గం అభ్యున్నతికి బాటలు వేసింది దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి షేక్ ఆసిఫ్‌గారు అన్నారు. నగరాల కులస్తుల రాష్ట్ర బీసీ సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి కేవస్ జగన్ ఆధ్వర్యంలో నగరాల సామాజికవర్గ ఆత్మీయ సమావేశం కొరగంజి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించారు.

ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నగరాలకు ఏమి మేలు చేసిందనే అంశలతో రూపొందించిన కరపత్రాన్ని ఆసిఫ్‌గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షేక్ ఆసిఫ్‌గారు మాట్లాడుతూ నగరాల సామాజికవర్గానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అండగా నిలిచి వారి అభ్యుదయానికి బాటలు వేశారన్నారు. రాజశేఖరరెడ్డి తన పాలనలో నగరాలు వెనుకబాటును ఎదుర్కొంటున్నారని గ్రహించి వారిని బీసీ జాబితాలో కొన్ని జిల్లాలో గుర్తిస్తూ జీవో ఇచ్చారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా వచ్చిన తరువాత రాష్ట్రంలోని 26 జిల్లాల్లోనూ నగరాలను బీసీలుగా గుర్తిస్తూ జీవో ఇచ్చారన్నారు. దీనివలన నగరాల యువత ఉన్నత విద్యావకాశాలను పొందటమే కాకుండా తద్వారా మంచి ఉపాధి అవకాశాలను పొందేందుకు అవకాశం కలిగిందన్నారు.

రాష్ట్రంలో అత్యధిక ప్రాధాన్యత కలిగిన విజయవాడకు మేయర్‌గా నగరాల ఆడపడచు రాయన భాగ్యలక్ష్మిని నియమించారన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో రెండో అతి పెద్ద ఆలయమైన దుర్గగుడికి ఛైర్మన్‌గా పైలా సోమినాయుడుని నియమించారని వివరించారు. అనేక ప్రధాన ఆలయాలకు, కార్పొరేషన్లకు సభ్యులుగా నియమించారని, పలువురు కార్పొరేటర్లుగా కూడా వచ్చారని గుర్తు



చేశారు. వాటితో పాటుగా శ్రీశైలం దేవస్థానం వద్ద సుమారు 50 సెంట్ల స్థలాన్ని నగరాల సామాజికవర్గానికి కేటాయింపు చేశారన్నారు. నగరాల సామాజికవర్గాన్ని గుండెల్లో పెట్టుకొని చూసుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం 14ఏళ్లగా ఉన్నప్పటికీ నగరాలకు ఎటువంటి మేలు చేయలేదని, ఘోరంగా అవమానించారని దానిని గుర్తించాలని కోరారు. నగరాలు, మైనార్టీలు పశ్చిమ నియోజకవర్గంలో సోదరులుగా జీవిస్తున్నారని చెప్పారు. గతంలో నగరాల సామాజికవర్గ ప్రజాప్రతినిధులకు మైనార్టీలు అండగా ఉన్నారని, అలాగే ముస్లిం ఎమ్మెల్యేలకు నగరాలు అండగా నిలిచారని గుర్తు చేశారు. ఈ సారి తనకు జగన్‌మోహన్‌రెడ్డి అవకాశం కల్పించారని తనను ఆశీర్వదించాల్సినదిగా కోరారు.

చేసిన మేలు నగరాలు మర్చిపోరు : కేవస్ జగన్

నగరాల సామాజికవర్గం తమకు మేలు చేసిన వారిని ఎప్పటికీ మర్చిపోరని కేవస్ జగన్‌గారు అన్నారు. తమ ఎదుగుదలకు బీసీ గుర్తింపు ద్వారా బాటలు వేసి, తమ పిల్లలు ఇంజనీర్లుగా, డాక్టర్లుగా ఎదగటానికి కారణమైన జగన్‌మోహన్‌రెడ్డికి నగరాలు అండగా ఉంటారని చెప్పారు. ముఖ్యంగా తమ సామాజికవర్గం బీసీలుగానే కాకుండా రాజ్యాధికారంలో భాగస్వాములను చేసేందుకు అవకాశం కల్పిస్తున్న జగన్‌కు తామంతా అండగా ఉంటామని, ఆ దిశగా తాము ప్రచారం చేస్తామని వివరించారు. జిల్లాలో తమ సామాజికవర్గం సుమారు 50వేలు ఉన్నారన్నారు. పశ్చిమంలో ఆసిఫ్‌కు, పార్లమెంట్ సభ్యుడు కేశినేని నాని గెలుపుకు అండగా ఉంటామని



వివరించారు. కార్యక్రమంలో దుర్గ కోఆపరేటివ్ బ్యాంక్ మాజీ ఛైర్మన్ కొరగంజి భాను, నాయకులు పోతిన వరప్రకాష్, ముదిలి మోహనరావు, ఇద్దిపిల్లి పవన్‌కుమార్, కే నాగేశ్వరరావు, బీసీ నేతలు రంగారావు, కే హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# జనం ఆస్తులపై జగన్ కన్ను

## 11వ డివిజన్ ప్రచారంలో గద్దె అనురాధ

విజయవాడ తూర్పు , మేజర్ న్యూస్: ప్రభుత్వ కార్యాలయాలు, భూములు, సచివాలయాలు తాకట్టు పెట్టిన జగన్కు చివరగా జనం ఆస్తులపై కన్నుపడిందని దాని కుట్రలో భాగమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అని జిల్లా



పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ తెలిపారు. ఆదివారం సాయంత్రం 11వ డివిజన్ తంగెళ్ళమూడి వారి వీధి, యలమంచిలి కుటుంబయ్య పార్కులో ఏరియాలలో కూటమి అభ్యర్థులు గద్దె రామమోహన్ను ఎమ్మెల్యేగా, కేశినేని శివనాథ్ను ఎం.పిగా గెలిపించాలని కోరుతూ గద్దె అనురాధ, గద్దె హేమాన్న




ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ ప్రజలు వారి ఆస్తుల భద్రత కోసం ఆస్తులపై డాక్యుమెంట్ రాయించుకుని, స్టాంపు పేపర్ కొనుక్కుని ప్రభుత్వానికి చెల్లించడం జరుగుతుందని, దాన్ని ఈ.సిలో చెక్ చేసి సక్రమంగా ఉన్నాయో? లేదో? అని సంతకాలు చేసి చట్టబద్దత కల్పించడమే ప్రభుత్వ అధికారుల పని అన్నారు. కానీ జగన్ తెచ్చిన కొత్త విధానంతో జిరాక్స్ పత్రాలు మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. రెండు రోజుల్లో ఈ చట్టం అమలులోకి వస్తుందని, ఫలితంగా కాయకష్టం చేసుకుని కొనుగోలు చేసిన చిన్నచితక వారి ఆస్థులు



కూడా రక్షణలేకుండా పోతుందన్నారు. ఒకవేళ జగన్ గెలిచి మళ్ళీ అధికారం చేపడితే ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టుకునేందుకు అన్ని రకాలుగా ప్రజల ఆస్తులను తన గుప్పెట్లో పెట్టుకున్నారన్నారు. ఇదే అదునుగా చేసుకుని వైకాపా నాయకులు ప్రజల ఆస్తులకు దొంగ పత్రాలు పుట్టించుకుంటారన్నారు. భూరక్షణ చట్టం, భూ భక్షక చట్టంగా మార్చడమే జగన్ ఎజెండా అని దాన్ని ప్రజలు గ్రహించి మలుచుకోవాలన్నారు. మనకు, మన ఆస్థులకు రక్షణ కావాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని అందు కోసం తూర్పులో ఎమ్మెల్యేగా గద్దె రామమోహన్ కు ఎం.పిగా కేశినేని శివనాథకు రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కోనేరు రాజేష్, పామర్తి కిషోర్, దేవరపల్లి ఆంజనేయులు, మీసాల నాగేంద్ర, కోనేరు రాధాకృష్ణ, పాలడుగు దుర్గాప్రసాద్, బంగారు మురళీ, కలగర మాలతి, వల్లభనేని సుగుణ, పట్నాల సాంబశివరావు, లంకా రేవంత్కుమార్, వలీభాషా, అన్నాబత్తుల సాంబశివరావు, వసంత తదితరులు ఉన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న ఎన్డీఏ కూటమి శ్రేణులు

కంచికచర్ల ఏప్రిల్ 28 మేజర్ న్యూస్ ఎన్ డి ఏ కూటమి బలపరిచిన నందిగామ నియోజకవర్గ అభ్యర్థిని తంగిరాల సౌమ్య విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కే సినేని శివనాథ్ లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల దేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ముమ్మరంగా ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం స్థానిక బాబాయ్ హొటల్ సందు హనుమాన్ పేట లో ఎన్నికల ప్రచార%శీ% నిర్వహించారు. ఈ సందర్భంగా కోగంటి బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి దుష్టపాలన కొనసాగిస్తున్నారని వారిని రాష్ట్ర నుంచి తరిమి కొట్టేందుకు ప్రజల సన్నద్ధంఅవ్వాలని కోగంటి పిలుపునిచ్చారు. ప్రజలంతా ఏకమై సైకిల్ గుర్తుకే



ఓటు వేసి ఎన్డీఏ కూటమి అభ్యర్థులైన తంగిరాల సౌమ్య కేశినేని శివనాథులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. దోచుకో దాచుకో ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని మన ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని ఆయన ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో కోగంటి బాబు గుత్త రత్నం గుర్రం రామకృష్ణ,వేమా కిషోర్, నన్నపనేని సీతారామరాజు, నన్నపనేని బాబు టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు, నన్నప నేని సాంబశివరావు, తాడపనేని లక్ష్మణరావు,చలువాది నాగేశ్వరరావు, వెంపకొండ ,పోన్న పూల శ్రీకాంత్, తోటకూర దుర్గ, నల్ల నాగుల అరుణ,తోట ఓంకార్, అల్లాడి కోటేశ్వరరావు,జంపాని ప్రసాద్, సైదులు ,సుధాకర్, ఇమ్రాన్, నాగుల్ మీరా, బర్రె వాసు, మేడిదశ్రీనివాసరావు, శేషం కనక రత్నం ,కొండూరు శరత్ కుమార్, నంబూరు దుర్గారావు, గొర్రెపాటి గాంధీ, బర్రె శంకరరావు ,తదితర జనసేన టిడిపి కార్యకర్తలు ప్రత్యర్థుల మహిళ పాల్గొన్నారు.

# గన్నవరం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమమే నా ధ్యేయం - యార్లగడ్డ

హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో ప్రజలకు సేవ చెయ్యడానికి మాత్రమే రాజకీయాల్లోకి వచ్చాను అని, ప్రజలను దోచుకోవటానికి, వేధించటానికి తాను రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు మేలు చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని గన్నవరం నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. తనకు ఒక అవకాశం ఇచ్చి గన్నవరం ఎమ్మెల్యే గెలిపిస్తే అభివృద్ధి సంక్షేమమే



ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఆదివారం ఉంగుటూరు మండలం వేమండ, ఇందుపల్లి, మదిరపాడు, చాగంటిపాడు, చికినాల, బోకినాల, వేంపాడు, తరిగొప్పల గ్రామాల్లో ఎన్డీయే కూటమి అభ్యర్ధులైన యార్లగడ్డ వెంకట్రావు, మచిలీపట్నం ఎంపి అభ్యర్థి వల్లభనేని బలశౌరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను, గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి తాను చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామంలోని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి స్పష్టమైన హామీలు ఇస్తూ ముందుకు సాగారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి భుజంపై చేయి వేసి నేనున్నానని భరోసానిస్తూ సాగిన ఈ కార్యక్రమంలో యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే ఉచిత తాగునీటి కుళాయి పథకాన్ని అందిస్తాను అని అన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి సురక్షిత తాగునీటిని అందించడం తన కర్తవ్యం అన్నారు. పోలవరం కాలువ నీటిని ఏలూరు కాల్వకు మళ్ళింపు పథకం ఈ ప్రభుత్వం పక్కన పెట్టిందని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పథకాన్ని పూర్తి చేసి డెల్టా గ్రామాల్లో సాగునీటి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మల్లవల్లి, విరపనేని గూడెం పారిశ్రామికవాడలో పూర్తిస్థాయిలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు, ఈ నియోజక వర్గంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తను అని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని యార్లగడ్డ తెలిపారు. ఈ ప్రభుత్వంలో నిరుద్యోగ సమస్య అధికమైందని దీని నివారించాలంటే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని తెలిపారు. అభివృద్ధి పరంగా, పారిశ్రామిక పరంగానూ వెనుకబడిపోయిన రాష్ట్రాన్ని ముందుకు నడిపించే సత్తా కేవలం చంద్రబాబు నాయుడుకి మాత్రమే ఉందని, ఈ విషయం రాష్ట్ర ప్రజలందరూ గమనించి తెలుగు దేశానికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గానికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనకు, బందరు పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలసౌరికి గాజు గ్లాస్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వెంకట్రావ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ 15రోజులు నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కోరారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం గ్రామానికి వచ్చిన యార్లగడ్డకు అడుగుతున్న ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలమాలలతో, పూల వర్షం కురిపిస్తూ మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అరుమాళ్ళ కృష్ణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆళ్ళ హనుక్, మండల మహిళా అధ్యక్షురాలు మండవ రమ్య, వేమండ పార్టీ అధ్యక్షులు కె.శ్రీను, తోట నాగ భూషణం, సునీల్, ఇందుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ రావు, ఉయ్యూరు మురళి, వేణు, యోహాను, నందమూరు



గ్రామ పార్టీ అధ్యక్షులు గుద్దేటి పోతురాజు, అనగానీ సురేష్, సుంకర శ్రీను, మండవ ప్రసాద్, అనీల్, మండవ ప్రసాద్, తలశిల సురేష్, తుమ్మల సాయి, భవాని, మధిరపాడు గ్రామ అధ్యక్షులు, తుమ్మల రామ కృష్ణ, జగదీష్, లత, తరిగొప్పల పార్టీ అధ్యక్షులు గోగినేని విష్ణు, సుబన్ అలి, వలి, వేంపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు కొలుసు రవీంద్ర, చికిణాల - బొకినాల పార్టీ నాయకులు హనుమాన్, నాగ బాబు, చాగంటిపాడు గ్రామ నాయకులు సుబ్బారావు, అనీల్, నాగ రమేష్ మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతును దగా చేసిన వైసీపీ పాలన - తీవ్ర సంక్షోభంలో వ్యవసాయం

**-పోలవరం - ఏలూరు కాలువలను అనుసంధానం చేస్తాంలి**

**-కోడూరుపాడు పంచాయితీ ఉమామహేశ్వరపురం గ్రామంలో వెల్లడించిన గన్నవరం నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు**

హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో గన్నవరం నియోజకవర్గం జనసేన, బిజెపి బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి యార్లగడ్డ వెంకట్రావు ఎన్నికల ప్రచారంలో వేగం పెంచారు. శనివారం సాయంత్రం ఆయన కోడూరుపాడు పంచాయితీ పరిదిలోని ఉమామహేశ్వరపురం గ్రామంలో స్థానిక నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి సూపర్ సిక్స్



పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి బలపరచిన జనసేన పార్టీ బందరు పార్లమెంట్ అభ్యర్ధి వల్లభనేని బాలశౌరి, గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ ద్వారా చంద్రన్న ప్రభుత్వంలో ఒక్కో రైతు రూ.1,15,000 లబ్ది పొందగా వీటిని వైసీపీ ప్రభుత్వం రద్దు చేసి రైతు భరోసా పేరుతో రూ. 37,500 మాత్రమే ఇచ్చారని తెలిపారు. చంద్రన్న పాలనలో వారంలోనే ధాన్యం బకాయిల చెల్లింపులు చేయగా, వైసీపీ పాలనలో నెలల సమయం పట్టిందని, ధాన్యం సేకరణ తగ్గించారని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన వెంటనే పోలవరం కుడి కాలువను బండారుగూడెం వద్ద నుండి ఏలూరు కాలువకు 33వ కిమీ వద్ద అనుసంధానం చేసి డెల్టా రైతులకు సాగునీటి కొరత లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం, బిజెపి బలపరచిన జనసేన పార్టీ బందరు పార్లమెంట్ అభ్యర్ధి వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ బందరు పోర్ట్ అభివృద్ధికి కేంద్రం నుండి నిధులు తెచ్చి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. పోర్టులవల్లే మద్రాస్, వైజాగ్ లు అభివృద్ధి చెందాయని పోర్టులద్వారా



నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. బందరు పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. అంపాపురంలో చెరువును బాగుచేసి తాగునీటిని అందిస్తామని, మల్లవల్లిలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. 15రోజులు నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే కుటమి అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం గ్రామానికి వచ్చిన యార్లగడ్డకు అడుగడుగున ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూల వర్షం కురిపిస్తూ మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చలమలశెట్టి రమేష్ బాబు, చిరుమామిళ్ళ సూర్యం, బచ్చుల బోసు, దయాల రాజేశ్వరరావు, గరికిపాటి నాగలక్ష్మి, కొండపల్లి వెంకటేశ్వరరావు, పూడి శివ, ఆర్నేపల్లి సూరిబాబు, గుండపనేని ఉమా వరప్రసాద్, మూల్పూరి సాయికళ్యాణి, వేగిరెడ్డి పాపారావు, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు, పుట్టా సురేష్, మొవ్వ వెంకటేశ్వరరావు, కలపాల సూర్యనారాయణ, మొవ్వ వేణుగోపాల్, సుజాత, మండవ రమ్యకృష్ణ, కాటూరు విజయ్ భాస్కర్, చలసాని శ్రీనివాసరావు, వంపుగాని చిన్ని, కొలుసు రాంబాబు, గరికిపాటి నాగబాబు, చందు చిరంజీవి, అంబటి రాజా, నూకల గోవిందయ్య, కొండపల్లి రాజా, సాయన మహేష్, మండెపూడి రామకృష్ణ, రెంటపల్లి పూర్ణ, రెంటపల్లి శ్రావణ్, రెంటపల్లి సునీత, కొండ్రు కిషోర్, సలాది జగదీష్, గండి అచియ్య, బాడిగ రాజేష్ కుమార్, కల్లె రాజేష్, వాసన సాయి మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడుగడుగునా ఊపు అందుకున్న రాజకీయ పార్టీల ప్రచారం

మైలవరం, మేజర్ న్యూస్, 28 ఏప్రిల్. 2024:మైలవరం మండలంలోని మైలవరం గ్రామంలో అధికార పార్టీ వైసిపి, విపక్ష పార్టీ టిడిపి, ఇండియా కూటమి అభ్యర్థులు ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో బ్రహ్మరథంతో అడుగున ప్రజానీరాజనాలతో ఇంటింటా ప్రచారాలు ఆదివారం నిర్వహించారు. వైసీపీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పామర్తి శ్రీనివాసరావు, ఇతర నాయకులు కార్యకర్తలతో 3,4,5 వార్డులలోని ఇంటింటి తిరిగి లోకల్ అభ్యర్థిని ప్రచారం నిర్వహించగా, టిడిపి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ కుమారుడు దిమంత్ సాయి ఆధ్వర్యంలో మైలవరం లోని 14, 15 వార్డుల్లో ఇంటింటికి తిరిగి అభివృద్ధి కావాలంటే ఎన్డీఏ అభ్యర్థి బిజెపి జనసేన బలపరిచిన వసంత కృష్ణ ప్రసాద్ ని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నితీష్ లితీష్ రాధాకృష్ణ తాళ్లూరు శేషగిరిరావు బిజెపి జనసేన నాయకుడు కూడా పాల్గొన్నారు. ఇండియా కూటమి సిపిఐ, సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి బుర్ర కిరణ్ విజయాన్ని కాంక్షిస్తూ మైలవరం పొందుగల అనంతారం ములకలపెంట మరుసు మెల్లి సీతారాంపురం తండా ప్రచార రథం ద్వారా కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పీవీ ఆంజనేయులు పాల్గొన్నారు.

## టిడిపి,జనసేన పార్టీల నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన "శ్రీ జోగి రమేష్ గారు"లి

తాడిగడప మేజర్ న్యూస్: ఈ రోజు(28/04)న పట్టణంలోని తాడిగడప నుంచి సుమారు 50 కుటుంబాలు పైగా టిడిపి జనసేన పార్టీల నుంచి పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిక, పార్టీ కండవాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు,ఎనమలూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త జోగి రమేష్.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## టిడిపిలో చేరికలు

జగ్గయ్యపేట, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్: మండలంలోని జయంతిపురం గ్రామం నుండి మాజీ ఎంపీటీసీ చింతలచెరువు నాగేంద్రం ఆధ్వర్యంలో పసుపులేటి శ్రీను, పసుపులేటి కుమార్, పసుపులేటి వినయ్ వారి కుటుంబ సభ్యులు వైఎస్ఆర్ పార్టీని వీడి శ్రీరాం చిన్నబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి



శ్రీరాం జయరాముడు,చిన్నబాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది శ్రీరాం తాతయ్యతోనే సాధ్యమని వైసిపిని వీడి టిడిపిలో చేరడం జరిగింది అని తెలిపారు.శ్రీరాం చిన్నబాబు మాట్లాడుతు రాబోయేది తెలుగుదేశం పార్టీయేనని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సమచిత స్థానం గౌరవం కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బండ్ల జ్ఞాన్ ప్రకాష్ , శ్రీనివాస్ ఎస్ కే కరీం, వాడకొప్పుల కొండ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

చల్లపల్లి, మేజర్ న్యూస్ఏప్రిల్ 28 : సజ్జా రామకోటయ్య సజ్జా రాజేష్ మెమోరియల్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం చల్లపల్లి రాజా కళాశాలలో ప్రారంభమైంది. టోర్నమెంట్ను చల్లపల్లి ఎస్ఐ సిహెచ్.చిన్నబాబు ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వారిని శుభాకాంక్షలు తెలిపారు. కోడూరు - వేకనూరు జట్ల మధ్య మొదటి మ్యాచ్



జరుగ్గా కోడూరు జట్టు నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. మధ్యాహ్నం లక్ష్మీపురం మొవ్వ జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో 20 పరుగుల తేడాతో మొవ్వ జట్టు విజయం సాధించింది. మందపాకల గల్లా శివ మచిలీపట్నం ఒలీవా జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో గల్లా శివ జట్టు 66 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. చల్లపల్లి పరిసర ప్రాంతాల నుంచీ క్రీడాకారులు, అభిమానులు పాల్గొని మ్యాచ్లు తిలకించారు. పోటీలను కె.బాబూరావు, కె.నవీన్లు పర్యవేక్షించారు.

## ఎలక్షన్ లో పంచేందుకు నిల్వ ఉంచిన మద్యం పట్టివేత

గన్నవరం, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్:గన్నవరం మండలం మెట్లపల్లి గ్రామంలో గన్నవరం మాజీ సర్పంచ్ టిడిపి నాయకులు గూడపాటి తులసిమోహన్ కుటుంబానికి చెందిన మామిడి తోటలో, రాబోయే ఎన్నికల్లో పంపిణీ చేసేందుకు భారీగా నిల్వ చేసిన మద్యం బాటిల్స్ ఆదివారం ఆత్కూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు 1,200 కేసులు ఉన్నాయని పోలీసుల సమాచారం.



## జగన్ మ్యానిఫెస్టో మోసం - టీడీపీ మ్యానిఫెష్టో సూపర్ : గద్దె రాజేష్

విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ : వైఎస్.జగన్మోహన్రెడ్డి ప్రజలను మళ్ళీ మోసం చేసే విధంగా వైఎస్సార్సీపీ మ్యానిఫెస్టో ఉందని, తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టో ప్రజలకు సంక్షేమం చేకూర్చేవిధంగా ఉందని జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ కుమారుడు గద్దె రాజేష్ అన్నారు.తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ ఆదివారం ఉదయం పాత పంచాయితీ ఆఫీస్ ఏటీఎం దగ్గర నుంచి గద్దె రామమోహన్ కుమారుడు గద్దె రాజేష్, గద్దె క్రాంతికుమార్లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్ళి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి, వాటి వల్ల జరిగే లబ్ధిని గురించి విపులంగా కరపత్రాలను అందచేసి వివరించారు. ఈ సందర్భంగా గద్దె రాజేష్ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో నవరత్నాలు అంటూ రాష్ట్ర ప్రజలనువైఎస్.జగన్మోహన్రెడ్డి మోసం చేశాడని, ఇప్పుడు మళ్ళీ ప్రజలను మోసం చేయడానికి నవరత్నాలు-2 అంటూ కొత్త మ్యానిఫెస్టో పేరుతో జగన్మోహన్రెడ్డి వస్తున్నాడని అన్నారు. జగన్మోహన్రెడ్డి మ్యానిఫెస్టోలోని ఏ ఒక్క అంశాన్ని గత ఐదు సంవత్సరాలుగా సరిగా అమలు చేయలేదన్నారు. మద్యనిషేదం అమలు చేయలేదని, యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదని, అర్హులైన పేదలకు కూడా సంక్షేమ పథకాలు ఇవ్వలేదని, అమ్మఒడిని సక్రమంగా అమలు చేయలేదని చెప్పారు.



చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే ఫించను లబ్ధిదారులకు నెలకు రూ.4 వేలను లబ్ధిదారుల ఇంటి దగ్గరకు వచ్చి అందచేస్తారని చెప్పారు. రాష్ట్రంలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500లు చొప్పున సంవత్సరానికి రూ.18 వేలు అందచేస్తామన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పారు. బడికి వెళుతున్న ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు ఇస్తామని, కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంత మందికి ఒకొక్కరికి రూ.15 వేలు చొప్పున ఇస్తామని వివరించారు. ప్రతి ఇంటికి ఉచితంగా మంచినీటి కుళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. ఈ పథకాలు అన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేస్తామని, జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం మాదిరిగా చిన్నపాటి కారణాలను చూపించి పథకాలను ఆపమని స్పష్టం చేశారు. జనసేన, బీజేపీ బలపరిచిన తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహనన్ను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలపించాల్సిందిగా కోరారు.

జనసేన నాయకులు గుత్తికొండ కృష్ణమోహన్ మాట్లాడుతూ గద్దె రామమోహన్ ఒక నిబద్ధతతో పనిచేసే వ్యక్తి అని, ఎవరకీ హాని తలపెట్టే ఆలోచన కూడా ఆయన కలలోకూడా ఊహించరన్న విషయం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసున్నారు. మంచి చేసే వారికి, మంచి వారికే తూర్పు ప్రజలు అండగా ఉంటారని, దాన్ని గత రెండు ఎన్నికల్లో రుజువుచేశారని, 2024లో రెట్టింపు మెజార్టీ ఇచ్చి మరొక్కసారి రుజువుచేసేందుకు తూర్పు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో తాడి బాబూరావు, యలమంచిలి పండు, పులదాసు మారుతీమోహన్, ఈశ్వర్ పేరేపి, గుణమాల రాజశేఖర్, బండి కోమలి, మురారి బాలజీ ప్రసాద్, గోవిందరాజు భాస్కర్, శ్యామ్, తాడి విజయకుమార్ తదితరులు ఉన్నారు.

## వైసీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు: తాతయ్య

జగ్గయ్యపేట, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్: మండలంలోని త్రిపురారం, రెడ్డి నాయక్ తండ గ్రామాలలో టిడిపి,బిజెపి,జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలతో కలిసి టిడిపి జాతీయ కోశాధికారి , టిడిపి, జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి, శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, త్రిపురారం, రెడ్యా నాయక్ తండ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 10 కుటుంబాలు వైఎస్ఆర్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి తాతయ్య పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూరానున్న ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు.సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని వైసిపి ప్రభుత్వం లూటీ చేసిందని అన్నారు.ప్రజల సంక్షేమం, అభివృద్ధి కావాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు.

జగ్గయ్యపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం సమిష్టిగా సైనికుల్లా పని చేద్దామన్నారు ఈ కార్యక్రమంలో ముల్లంగి రామకృష్ణారెడ్డి, కట్టా వెంకట నరసింహారావు, కొల్లి మార్షల్ స్టాలిన్, గడ్డం ఏసుబాబు, కానూరి కిషోర్, కొల్లి జయబాబు, పొట్టపొంగు బాబురావు, అన్నెపాగ ప్రపుల్ల శ్రీకాంత్, బొడ్డు మల్లికార్జున్ రావు, కరుణ్ చంద్,ముసునూరి పవన్, నూనవతు శ్రీను, సోమ్లు, చెన్నయ్య, హనుమంతు, నటుకుల రవి, బాణావతు బుజ్జిబాబు, నూనావత్



నారాయణ, కొండ,బాల్య,చిన్న,రామకృష్ణ, భూలు, సైదా తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీకి జే కొట్టిన వైసీపీ కార్యకర్తలు - పట్టణంలోని ఫ్రూట్ హాకర్స్

**- గుడివాడలోని అన్ని వర్గాల్లో మార్పు మొదలైందన్న వెనిగండ్ల రాము**

గుడివాడ, మేజర్ న్యూస్: రెండు దశాబ్దాలు కొడాలి నాని చేసిన అవకాశవాద రాజకీయాలతో నష్టపోయిన ప్రజలు వైసీపీని వీడి తెలుగుదేశంలో చేరుతున్నారని వెనిగండ్ల రాము పేర్కొన్నారు. వైసీపీ కార్యకర్తలుగా ఉన్న పట్టణంలోని ఫ్రూట్



హాకర్స్ 100మంది వరకూ వెనిగండ్ల రాము సమక్షంలో ఆదివారం టిడిపిలో చేరారు. వీరికి టిడిపి కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడలో వైసిపి మొత్తం ఖాళీ అవుతుందని, 2019లో చిరు వ్యాపారులందరూ వైసీపీకి మద్దతుగా నిలిస్తే అధికారంలోకి వచ్చిన తర్వాత కొడాలి నాని వారిని పట్టించుకోలేదన్నారు. ప్రజల బాధలు పట్టించుకోని ఎమ్మెల్యే తీరుపై విరక్తి చెంది, ప్రజలందరూ చంద్రబాబు నాయకత్వానికి మద్దతుగా నిలవడం మంచి పరిణామమన్నారు. పార్టీలో చేరిన చిరు వ్యాపారులందరికి తాను హామీ ఇస్తున్నానని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో మీ అందరికీ చేయూతనిస్తామని భరోసా ఇచ్చారు. గుడివాడలోని అన్ని వర్గాల్లో మార్పు మొదలైందని రాము పేర్కొన్నారు. టీడీపీలో చేరిన వారిలో గుడివాడ మండల వర్తక సంఘ నాయకులు నైనాల చిన్న, పిడుగు శీను(డాల్డా)ల ఆధ్వర్యంలో నైనాల నాగేశ్వరరావు, విజ్జి తాతారావు, మచ్చ నాగభూషణ్, యనమదల శ్రీనివాసరావు, బత్తుల గోవిందు, బత్తుల కోటి, కోటి వెంకటరమణ, భాస్కర రావు, గుర్రాల సింహాచలం, పలువురు వైసీపీ కార్యకర్తలు టిడిపిలో చేరిన



వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి, యలవర్తి, బాబ్జి, బూరగడ్డ శ్రీకాంత్, లింగం ప్రసాద్, మడక అరవింద్, జనసేన పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, వడ్డే గిరి, పెద్ది కిషోర్ తదితరులు పాల్గొన్నారు.